# ఈవిఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్



2లో...

కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 30, సెప్టెంబర్ 2023 16 పేజీలు



2లో..

# అంతులేని జాప్యం ఇంకెన్నాళ్ళు

**అవస్థల పాలవుతున్న పల్లె ప్రజానీకం**

**చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రేషన్ డీలర్ల నియామకం అంతులేని జాప్యం జరుగుతుండడంతో పల్లె ప్రజానీకం అవస్థల పాలవుతున్నారు. ఇంచార్జ్ రేషన్ డీలర్లతో వినియోగదారులు రేషన్ సరుకులు పొందడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలుస్తుంది. ఇటీవల ఖాళీ అయిన రేషన్ డీలర్ల స్థానంలో నూతన డీలర్ల నియామకానికి నోటిఫికేషన్ ఇచ్చి నెలలు గడిచిపోతున్నా నియామక ప్రక్రియ ముందుకు సాగడం లేదు.



2వ పేజీలో...

## మంత్రి కేటీఆర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

**ఏర్పాట్లను పరిశీలిస్తున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర ఐటీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు.

# ఎంఐఎం తీరుపై బిజెపి ఆగ్రహం

**హిందుత్వం పై దాడికి కుట్ర జరుగుతుంది**

**ఎంపి కార్యాలయం వద్ద మజ్లీస్ కార్యకర్తలకు ఏం పని..?**

**కరీంనగర్, ప్రభాతవార్త :** కరీంనగర్ పట్టణంలో మజ్లీస్, ఎంఐఎం కార్యకర్తలు బరితెగించారని బిజెపి పార్లమెంట్ కన్వినర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఆరోపించారు. శుక్రవారం కరీంనగర్ పట్టణంలో ఎంపి కార్యాలయం, నివాసం వద్దకు మజ్లీస్ కార్యకర్తలు బైక్‌లపై వచ్చి అలజడి సృష్టించాడని ఆయన ఖండించారు.

2లో..



## విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన అందించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**విద్యా బోధనపై విద్యా శాఖ అధికారులతో సమీక్ష**



2లో...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని, మనకు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ వెనుకబడిన ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.



# అంతులేని జాప్యం ఇంకెన్నాళ్ళు

మొదటి పేజి తురువాయి..

ఇదిలా ఉంటే మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో నిలువ నీడ లేని నిరుపేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేసేందుకు రూపకల్పన చేసిన రేషన్ షాపుల్లో ఏళ్ళు తరబడి నుండి ఇంచార్జ్ రేషన్ డీలర్‌లతోనే కాలం వెల్లదీస్తున్నారు. ఇదిలా ఉంటే గత పాలకులు నిరుపేదలకు అందుబాటులోనే కావాల్సి న సరుకులన్ని మార్కెట్ రేట్ కంటే తక్కువకు రేషన్ డీలర్‌ల ద్వారా పంపిణీ జరిగేది. ప్రస్తుత రేషన్ షాపుల ద్వారా కేవలం రేషన్ బియ్యం మాత్రమే పంపిణీ జరుగుతుంది. ఇంచార్జ్ రేషన్ డీలర్‌లతో వినియోగదారులకు సకాలంలో రేషన్ బియ్యాన్ని సరఫరా చేయలేకపోతున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇదిలా ఉండగా గతంలో రేషన్ డీలర్‌లుగా విధులు నిర్వహించి చనిపోయిన సంఘటనలు అనేక మంది ఉన్నాయి. ఇటువంటి సందర్భంలో వారి వారసత్వంగా ఉన్న కుటుంబసభ్యుల్లో ఒకరికి నియామకపత్రాలు అందజేయాల్సి ఉంది. అందుకు 10వ తరగతి ఖచ్చితంగా ఉత్తీర్ణత కావాల్సి ఉండాల్సిందే. గత కొన్ని సంవత్సరాలుగా రేషన్ డీలర్ నిలిచిపోవడంతో ఇంచార్జ్ రేషన్ డీలర్‌లతోనే అధికారులు నెట్టకొస్తున్నారు. ఫలితంగా అటు రేషన్ డీలర్‌లు, ఇటు వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొంతమంది రేషన్ డీలర్‌లు వయోభారం మీద పడి తాము రేషన్ షాపులను నిర్వహించలేవని, స్వచ్ఛందంగా రాజీనామాన చేసిన సంఘటనలు సైతం ఉన్నాయి. ఇటువంటి రేషన్ షాపులు సైతం ఇంచార్జ్ డీలర్‌లతోనే కొనసాగిస్తున్నారు. వాస్తవంగా ఈ గ్రామాల్లో అయితే రేషన్ డీలర్ పోస్టులు ఖాళీలు అయితే తక్షణమే నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయాలని సివిల్‌సప్లై అధికారులు సంబంధిత అధికారులను లిఖితపూర్వంగా వివరాలను పంపించడం జరిగింది. ఖాళీ అయిన రేషన్ డీలర్‌ల నియామకానికి ఆర్డీవోలు నోటిఫికేషన్ జారీ చేసి నెలలు గడిచిపోతున్నాయి.. తప్ప డీలర్‌ల నియామక ప్రక్రియ పూర్తి కాలేదు. ఇప్పటికైనా రేషన్ డీలర్‌ల నియామకంలో జరుగుతున్న అంతులేని జాప్యాన్ని నివారించి నెలవారీగా సకాలంలో రేషన్ సరుకులను ఏ మేరకు పంపిణీ చేయిస్తారో వేచి చూడాల్సిందే.

## విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన అందించాలి

మొదటి పేజి తురువాయి..



శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి మండల నోడల్, విద్యా శాఖ అధికారులతో విద్యా బోధన, విద్యార్థుల ఆరోగ్యం, తొలి మెట్టు, ఉన్నత కార్యక్రమాల నిర్వహణ వంటి పలు అంశాలపై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన దగ్గర ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకకం అమలుపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు తొలి మెట్టు, ఉన్నత, లక్ష్యా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులపై మనం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తల్లిదండ్రులకు తెలియజేయాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో తరగతుల వారీగా వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా టాయిలెట్లు ఇబ్బంది ఉన్న ప్రభుత్వ పాఠశాలల వివరాలు అందించాలని అన్నారు. విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు తప్పనిసరిగా అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, అకాడమిక్ కో ఆర్డినేటర్ పిఎం షేక్, ఎంఈఓలు, మండల నోడల్ అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## మంత్రి కేటీఆర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

మొదటి పేజి తురువాయి..

అక్టోబర్ 3న రాష్ట్ర ఐటి,మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ ధర్మపురిలో పర్యటించనున్న నేపథ్యంలో శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష,ఎస్పీ ఎగ్గడి భాస్కర్‌తో కలిసి మాతా శిశు కేంద్రం,ఫైలాన్,హెలిప్యాడ్ కళాశాల మైదానాన్ని సందర్శించి పనులను పరిశీలించారు.అలాగే నూతనంగా నిర్మాణం అవుతున్న ఫైలాన్ బహిరంగ సభా స్థలి,కావాల్సిన ఏర్పాట్లు ,మాతా శిశు ఆసుపత్రి భవనం ప్రారంభోత్సవాల్లో తీసుకోవాల్సిన ముందుస్తు జాగ్రత్తలపై కలెక్టర్,ఎస్పీలకు,మంత్రి దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,దివాకర్,డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పిటిసి బత్తిని అరుణ,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రామన్న,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్,వైస్ చైర్మన్ సునీల్ పాల్గొన్నారు.



# రామగుండం దశాబ్ది ప్రగతి సభ ఏర్పాట్ల పరిశీలించిన మంత్రి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** అక్టోబర్ 1న రాష్ట్ర మంత్రి కెటిఆర్ పాల్గొననున్న రామగుండం దశాబ్ది ప్రగతి సభ ఏర్పాట్లను శుక్రవారం సాయంత్రం రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరిశీలించారు. రాష్ట్ర మంత్రి కెటిఆర్ రామగుండం నియోజక వర్గంలో అక్టోబర 1వ తేదీన గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రు స్టేడియంకు రానున్నారని వారు తెలిపారు. ఐటి, ఇండస్ట్రియల్ పార్కులకు శంకుస్థాపన, గృహలక్ష్మి, ప్రొసిడింగ్స్ 100 కోట్ల అభివృద్ధి పనుల పైలాన్ ఆవిష్కరణ, పెద్దంపేట, రాయదండి కుర్సు కం భూములకు, 76, 58, 59 జీవోల ద్వారా పట్టాలను మంత్రి కెటిఆర్ పంపిణీ చేయనున్నారని తెలిపారు. అనంతరం కెసిఆర్ పాలనలో రామగుండం దశాబ్ది ప్రగతి సభలో ప్రసంగిస్తారని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని అన్నారు. వారి వెంట నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు తదితరులున్నారు.

**అభివృద్ధి, సంక్షేమాలకు ఆకర్షితులయ్యే బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు ..**

ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శన పాలనను అందిస్తున్నారని, ఇక్కడ అమలు జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరుతున్నారని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. తొమ్మిదేళ్ల అనతి కాలంలోనే తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచేంతగా ఎదిగిందని అన్నారు. తెలంగాణకు సిఎం కెసిఆర్ పాలనే శ్రీరామ రక్షని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోమారు బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని, సిఎం కెసిఆర్‌ను హ్యాట్రిక్ సిఎంగా గెలిపించాలని కోరారు. పెద్దంపేట ఎంపిటిసి శరణ్య మధూకర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో, బిఆర్ఎస్ నాయకులు బొడ్డు రవీందర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి మంత్రి, ఎమ్మెల్యే కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్ పెంట రాజేష్, నాయకులు నారాయణదాసు మారుతి, కదరావేణశ్రీనివాస్ రెడ్డి, పిల్లి రమేష్, కలువల సంజీవ్, దొమ్మేటి వాసు, బెండే నాగభూషణ్‌గౌడ్, తోకల రమేష్, ఈదునూరి శ్రీకాంత్, నిట్టూరి రాజు, చింటూ ఇరుగురాల శ్రావణ్, ఈదునూరి కిరణ్ తదితరులున్నారు.

## ఈవిఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్

మొదటి పేజి తురువాయి..



**కరీంనగర్ ప్రభాతవార్త:** వివిధ రాజకకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి ఈవిఎం గోడౌన్‌ను పరిశీలించారు. శుక్రవారం కలెక్టర్ ఈవిఎం గోడౌన్ సందర్శించి ఈవిఎం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవిఎం గోడౌన్‌లను, స్ట్రాంగ్ రూమును ప్రతి మూడు నెలలకు ఒక్కసారి పరిశీలించడం జరుగుతుందని, అందులో భాగంగా శుక్రవారం కూడా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం గోడౌన్ పరిసరాలను పరిశీలించి పలు విషయాలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్‌డిఓ కే.మహేశ్వర్, ఏఓ సుధాకర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బీఎస్పీ గాలి అనిల్‌కుమార్, బీజేపీ నాంపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ మడుపు మోహనా చారి, ఎంఐఎం బర్కత్ అలీ, బిఆర్ఎస్ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, టీడీప కళ్యాణపు ఆగయ్య, ఎలక్షన్స్ డిటి తహసీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఐఎం తీరుపై బిజెపి ఆగ్రహం

మొదటి పేజి తురువాయి..



ఈ సందర్భంగా ప్రవీణ్ రావు మాట్లాడుతూ ఎంఐఎం కార్యాకర్తలకు పెద్ద సంఖ్యలో ర్యాలీకి వస్తుంటే ఆనుమతి ఎలా ఇచ్చారంటూ మండిపడ్డారు. ప్రజా సమస్యలపై ఆందోళన చేసేందుకు అనుమతి ఇవ్వకుండా హౌజ్ అరెస్టు చేస్తున్న పోలీసులు ర్యాలీని ఎందుకు అడ్డుకోలేరని ప్రశ్నించారు. బిజెపి కార్యకర్తలు నాయకుల మనోధైర్యాన్ని దెబ్బతీసేందుకు బీఆర్ఎస్ మజ్లిస్ చేస్తున్న కుట్రలకు పోలీసు వంతపాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయన్ని ఎంపి బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లి తదుపరి కార్యచరణ చేయడం జరుగుతుందని అన్నారు.బిజెపి నాయకులు సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలం చేరుకోని పార్టి కార్యాలయం వద్దకు వచ్చి హిందుత్వనికి, బండి సంజయ్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేసిన వారిని అరెస్టు చేయలని పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. వీరి వెంట కార్పొరేటర్ రాపర్తి ప్రసాద్, ఉప్పరపల్లి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## మహ్మద్ ప్రవక్త అన్ని వర్గాలకు స్ఫూర్తి దాయకం

- నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని మిలాదున్నబి సందర్భంగా మర్కజి మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. బొంబాయి స్కూల్ నుండి ప్రారంభమైన ర్యాలీ అస్లామ్ మజీద్ చౌరస్తా నుండి కరీముల్లాషా దర్గా వద్ద ముగిసింది. నాఖా చౌరస్తా వద్ద మత గురువు ఫరీద్ బాబను నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి శాలువాతో తస్కరించి, ముస్లింలకు మహ్మద్ ప్రవక్త జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మహ్మద్ ప్రవక్త ప్రేమ శాంతిని కోరుకున్నారని, వారు అన్ని వర్గాలకు స్ఫూర్తి దాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో సమద్ నవాబ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, షేక్ షేహన్ష, మీరాజ్, బషీర్, మాసుం భాయ్, హనీఫ్, జీడీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న జమ్మికుంట ప్రజలు

**- వరుస దొంగతనాలతో.. బెంబేలెత్తుతున్న జమ్మికుంట ప్రజలు..**

**- యూనియన్ బ్యాంకు ఎటిఎం ధ్వంసం.. సొమ్ము పదిలం..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలో గత ఆరు మాసాలుగా ఒక్క మాటలో చెప్పాలంటే... దోపిడి దొంగలు పోలీసుల విధులకు సవాల్‌గా మారారని చెప్పాలి. ఆనాడు గుడిలో దొంగతనం, ఇళ్లలో దొంగతనాలు, బ్రాండి షాపులో దొంగతనాలు, నిన్నగాక మొన్న మంగళవారం వారసంతలో ఐదు ఆపిల్ ఫోన్లు దొంగతనానికి గురికాగా, శుక్రవారం రాత్రి పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న యూనియన్ (ఆంధ్ర) బ్యాంకు సంబంధించిన ఎటిఎం షటర్ తాళాలు పగులగొట్టి ఆగంతకుడు లోనికి చొరబడ్డాడు. మొదటగా లోపలికి వెళ్లకముందే మైక్ మొత్తుకోకుండా అలారం వైర్లు కట్ చేసి, దొంగ లోపలికి ప్రవేశించినట్లు తెలుస్తుంది. ఎటిఎం లోపటికి ప్రవేశించిన దొంగ కత్తితో కూరగాయలు తరిగినట్లుగా, ఎటిఎం బాక్స్‌ను మద్యగా చీల్చాడు. అందులో ఉన్న సొమ్మును దొంగలించేందుకు శతవిధాలుగా ప్రయత్నం చేసినట్లు దర్యాప్తు చేస్తున్న పోలీస్ అధికారులు వాపోతున్నారు. శుక్రవారం బ్యాంకు ఎటిఎంను దొంగలు పగులగొట్టి 17లక్షల రూపాయలు ఎత్తుకెళ్లారని పుకార్లు... షికార్లు చేసాయి. బ్యాంకు అధికారులు మాత్రం ఎంత సొమ్ము ఉందో... ఎంత సొమ్ము పోయిందో..? ఇప్పుడే ఏం చెప్పలేం అన్నారు. కరీంనగర్ డిసిపి లక్ష్మీనారాయణ, హుజురాబాద్ ఎసిపి జీవన్‌రెడ్డి, జమ్మికుంట సిఐ బార్పాటి రమేష్, రూరల్ సిఐ కిశోర్, హుజురాబాద్ సిఐ రమేష్‌లు రంగంలోకి దిగి, 5గంటల పాటు క్లూస్ టీంల సహకారంతో సీసీ ఫుటేజ్‌ల ఆధారంగా పరిశోదన చేసారు. దొంగతనానికి వచ్చిన అగంతకుడు తెల్లని చొక్క ధరించి, ఒక్కడే రాత్రి 12.17 నిమిషాల సమయంలో బ్యాంకు ఎటిఎంలో చొరబడినట్లు సీసీ ఫుటేజ్‌ల ఆధారంగా పోలీసులు వెల్లడించారు. కరీంనగర్ డిసిపి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎటిఎంను పగులగొట్టి సొమ్ము ఎత్తుకపోవడానికి ఆగంతకుడు ప్రయత్నించాడని, ఎంతకి లోపల ఎటిఎంలో క్యాష్ బాక్స్ తెరుచుకోకపోవడంతో వెనుదిరిగిపోయాడని, 42లక్షల 1700 రూపాయల నగదు భద్రంగానే ఎటిఎంలో ఉన్నదని డిసిపి వెల్లడించారు. సీసీ ఫుటేజ్‌ల ద్వారా నిందితున్ని గుర్తిస్తున్నామని త్వరలో పట్టుకుంటామన్న ఆశాభావాన్ని పోలీసులు వ్యక్తం చేసారు.

**- దోపిడిలను అరికట్టలేకపోతున్న జమ్మికుంట పోలీసులు..**

జమ్మికుంట పట్టణంలో వరుస దొంగతనాలు జరుగుతున్న స్థానిక పోలీసులు దోపిడిలను నివారించలేకపోతున్నారని పట్టణ ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. సాక్షాత్తు వెంకటేశ్వర స్వామి ఆలయంలో దొంగతనం జరిగింది. క్రిష్ణకాలనీ, ఇతర కాలనీలలో తాళం వేసి ఉన్న ఇండ్లలో దోపిడిలు జరిగాయి. బజ్జీల బండి పుల్లారావు ఇంటిలో ఆరులక్షల రూపాయల నగదును దొంగలు తాళాలు పగులగొట్టి ఎత్తికెళ్లిన ఈరోజు వరకు ఆ సంఘటనపై ఎలాంటి ఊసు లేకుండా పోయింది. ఇండ్ల ముంగిట్లో పెట్టిన సైకిల్ మోటార్‌ను ఎత్తుకుపోయారు. కొత్తపల్లిలో బ్రాండీ షాపు తాళాలు పగులగొట్టి మద్యం, నగదు ఎతుకెళ్లారు. వీటన్నింటి కంటే జమ్మికుంట పట్టణంలో ప్రతి మంగళవారం జరిగే వారసంతలో ప్రతి వారం ఎదో నాలుగు దొంగతనాలు జరుగుతూనే ఉన్నాయి. నిన్న గాక మొన్న మంగళవారం ఐదు ఆపిల్ ఫోన్‌లను దొంగలు ఎత్తుకపోగా, ఒకరిద్దరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఇప్పటికి వారసంతలో 50 సెల్‌ఫోన్లకు పైగా దొంగలు తస్కరించారన్న విషయం పట్టణ ప్రజలందరికి తెలిసిన విషయమే. ఇన్ని సంఘటనలు జరుగుతున్న జమ్మికుంట పోలీసులు దోపిడిలను అరికట్టలేకపోతున్నారన్న అపవాదులు ఈ మండల ప్రజల్లో నాటుకుపోయింది. తెలిసిన వాళ్లు, పోలీసులను ప్రశ్నిస్తే.. మెన్ ప్రాబ్లం అండి.. 40మంది ఉండాలి.. 20మంది కూడా లేరు.. అన్న సమాధానం వస్తున్నాయి. జిల్లాలోనే సీసీ కెమెరాల ఏర్పాటులో ఆదర్శంగా నిలిచిన జమ్మికుంట పట్టణం ఈరోజు సగం సీసీ కెమెరాలు కూడా పనిచేయలేకపోతున్నాయంటే ప్రజల మాన, ప్రాణాల, ఆస్తుల మీద మన అనే మన పోలీసులకు ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుంది. ఇప్పటికైనా జమ్మికుంట పోలీసులు శాస్త్రీయ కోణంలో దొంగతనాలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గ్రామాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గ్రామాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్రం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు అన్నారు. మండలంలోని గ్రామపంచాయతీ భవనం 26 లక్షల 50 వేల రూపాయలతో మల్యాల గ్రామపంచాయతీ భవనం 26 లక్షల రూపాయలతో నిర్మించిన భవనాలను శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాకమునుపు తెలంగాణ ఏ విధంగా ఉందో గత తొమ్మిది సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి రాష్ట్రంలోని పల్లెలు ఎంతో అభివృద్ధి చెందాయని దానికి కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన అన్నారు.పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలందరినీ కన్నబిడ్డల వలె కాపాడుతూ ఎవరికి ఏ కష్టం రాకుండా చూస్తున్నారని పల్లె ప్రజలకు అన్ని విధాల ఆదుకుంటున్నారని వారు తెలిపారు. గ్రామాలలో అంతర్గత రహదారులు దాదాపు 90 శాతం పూర్తయి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాకముందు పరిపాలించిన ప్రభుత్వాలు ఏ అభివృద్ధి చేయలేదని ప్రజలను పట్టించుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు కళ్యాణ లక్ష్మీ,పెన్షన్లు రైతు రుణ మాపీ రైతుబంధు ఉచిత కరెంటు కేసీఆర్ కిట్టు అనేక సంక్షేమ ఫలాలు ప్రజలకు అందజేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఫలాలు సక్రమంగా జరగాలంటే వచ్చే ఎన్నికలలో మళ్లీ కేసీఆర్ ని మన ముఖ్యమంత్రిగా గెలిపించాలని ఆయన కోరారు. అలాగే కాల్వశ్రీరాంపూర్ సర్పంచ్ ఆడెపు శ్రీదేవి రాజు గ్రామపంచాయతీ భవనం వెనక ఉన్న నీలకంఠ చెరువు నీరు ప్రజలు నివసిస్తున్న ఇండ్ల ప్రక్క నుండి నీరు వెళ్లడంతో దుర్వాసన వచ్చి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దానికి ఏ విధంగానైనా సర్వే చేయించి ఆ పనిని పూర్తి చేయాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని కోరగా ఎమ్మెల్యే



స్పందించి త్వరలోనే సర్వే చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నూనెటి సంపత్‌యాదవ్,జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, వైస్ ఎంపిపి జూకంటి శిరీష,సింగిల్ విండో చైర్మన్లు చదువు రామచంద్రారెడ్డి,గజ్వేల్ పురుషోత్తం,ఉపసర్పంచ్ కర్ణాకర్‌రావు,మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి ఇబ్రహీం నిదానపురం దేవయ్య,ఆయా గ్రామాల సర్పంచులు లంక రాజేశ్వర్ సదయ్య, ఆడెపు శ్రీదేవి రాజు, ఎంపిటిసిలు మాదాసి సువర్ణ రామచంద్రం, ఎంపిడివో రామ్మోహన్ ఆచారి ఆయా గ్రామాల పాలకవర్గం సభ్యులు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్యారంటీ పథకాలపై ప్రచారం నిర్వహించిన విజ్జన్న

ఎలిగేడు,ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే ఐదు గ్యారంటీ పథకాలపై శుక్రవారం ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యాక్షుడు చింతకుంట విజయ రమణారావు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి,సర్పంచి వెంకటేశ్వరరావు,కొండ తిరుపతిగౌడ్,మాజీ ఉపసర్పంచి తానపర్తి వెంకటేశ్వరరావు, కీర్తి,శ్రీనివాస్, కోరుకంటి సంపత్‌రావు,రాఘవేంద్ర,రవీందర్‌రావు,పల్లె పవన్‌తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కావాలనుకుంటేనే ఎన్నికలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణిలో రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కావాలనుకుంటేనే ఎన్నికలు జరుగుతాయని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి అన్నారు. శుక్రవారం యైటింక్లయిన్‌కాలనీలోని ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణిలో రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికలు కార్మికులు కోరుకున్న, ఎన్నికలు కావని, కొన్ని సంఘాలు చేసిన బలవంతపు కుట్రలో భాగమేనని, ఈ ఎన్నికలన్ని ప్రభుత్వం, యాజమాన్యం కావాలనుకుంటేనే జరుగుతాయని ఆయన తెలిపారు. కార్మికులకు నెరవేరాల్సిన డిమాండ్ల సాధన తర్వాతనే యాజమాన్యం యూనియన్ ఎన్నికలు నిర్వహించాలని, ఇప్పటికీ కోల్ ఇండియాలో అమలైన 13 డిమాండ్లు అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులను కాలరాయడానికి అక్రమ విధానంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థలో లేని విధంగా సింగరేణిలో తీసుకు వచ్చారని, ఈ విధానం సరైంది కాదని అన్నారు. కోల్ ఇండియా మాదిరిగా ఇక్కడి సిస్టం ఉండాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఆర్జీ 2 బ్రాంచి కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుంట ప్రవీణ్, ఉపాధ్యక్షులు ఎస్.వెంకన్న, కె.శ్రావణ్, రామ్ సాగర్, రమేష్, బ్రాంచి కార్యదర్శిగా బి.సంతోష్‌ను నియమించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉల్లి మొగిలి, ఎస్.వెంకన్న, ఎం.భూమయ్య, జి.సురేష్, కె.శ్రావణ్, ప్రశాంత్, విజయ్‌తోపాటు ఆర్జీ 2 అధ్యక్షులు ఎ.భూమయ్య ఉన్నారు.

# కొండగట్టు అంజన్న ఆలయం నుండే కాంగ్రెస్ జైత్రయాత్ర

**- కాంగ్రెస్ ప్రచార రథానికి కొండగట్టులో పూజలు**

**- నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం**

మల్యాల, ప్రభాత వార్త:



చొప్పదండి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జైత్రయాత్ర ను ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం నుండే ప్రారంభిస్తున్నట్లు చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం అన్నారు. ఈమేరకు శుక్రవారం ఆయన కాంగ్రెస్ పార్టీ ప్రచార రథంకు కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం మాట్లాడుతూ.... రాబోయే ఎన్నికల్లో కొండగట్టు అంజన్న ఆశీర్వాదంతో చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ విజయ డంకా మోగిస్తామని, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు అధికార బిఆర్ఎస్ పార్టీ అవినీతి అక్రమాలను ప్రజలకు చేరవేస్తామని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలను ప్రజలను నమ్మవద్దని తెలంగాణ రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ కు ఓటేస్తే ప్రజా రంజక పాలన అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల, కొడిమ్యాల, గంగాధర, చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, నారాయణ, మనోహర్, శ్రీనివాస్ రెడ్డి, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు రాజేశం, కౌన్సిలర్ అశోక్, ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, నాయకులు చంద్రమోహన్ రెడ్డి, శనిగరపు తిరుపతి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ముత్యపు శంకర్, లక్ష్మణచారి, సతీష్ రెడ్డి, మారుతి, వినయ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సమస్యలపై స్పందించిన వినోద్‌కుమార్

కోరుట్ల, ప్రభాతవార్త



అంగన్‌వాడీల సమస్యలపై స్పందించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్‌కుమార్ స్పందించారు. తెలంగాణ అంగన్ వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జేఏసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్ వాడీల సమస్యలను పరిష్కరించాలని 28 డిమాండ్లతో గత నెల 28న తారీఖున ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చి సెప్టెంబర్ 11వ తేదిన నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేయడం జరుగుతుందని, నేటికి 19రోజుల కావస్తున్న సమయంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ రాష్ట్ర అంగన్‌వాడీ నాయకత్వం తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్‌కుమార్ హైదరాబాద్‌లో తన నివాసం కలిసి వినతి చేసి, అంగన్‌వాడీల 28డిమాండ్లపై వినోద్‌కుమార్ చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన విద్యావిధానంపై ప్రజలలో అవగాహన కల్పించాలని, అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి జరపాలన్నారు. అంగన్‌వాడీ జీతాల పెంపు, గ్రాడ్యువిటీ పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్ పెన్షన్, ప్రమాధ బీమా సౌకర్యం, హెల్త్ కార్డులు ఇతర డిమాండ్లపైన నాయకత్వంలో మాట్లాడి చాడ వెంకట్‌రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రితో మాట్లాడి రెండు రోజులలో అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రితో మాట్లాడిన తర్వాత ప్రకటన వస్తుందని హామి ఇచ్చారు. అంగన్‌వాడీ సమస్యపైన బోయినిపల్లి వినోద్‌కుమార్ కల్పించి రాష్ట్రంలో 70వేల మంది అంగన్‌వాడీలు సమస్యలు ప్రభుత్వం పరిష్కరించే విధంగా తోడ్పాటును అందించినటువంటి సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, అంగన్‌వాడీ జేఏసీ తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి.యూసుఫ్, సీపీఐ కార్యవర్గ సభ్యులు నరసింహ, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి టేకుమల సమ్మయ్య, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ అసోసియేషన్ ఏఐటీయూసీ, రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.సాయి ఈశ్వరి, ప్రధాన కార్యదర్శి నందూరి కర్ణకుమారి, ఉపాధ్యక్షులు కల్లూరి చందన్, కార్యదర్శి రజిత, రాష్ట్ర కోశాధికారి పొరిజాన్, రాష్ట్ర నాయకులు రజిత, పద్మ పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తాం

**- కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర సమ్మయ్య**

పాలకుర్తి, ప్రభాతవార్త.



కేశోరాం కాంట్రాక్టు కార్మికుల సమస్యల కోసం రాజీలేని పోరాటం చేస్తామని కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర సమ్మయ్య అన్నారు. శుక్రవారం ఆయన యాజమాన్యం తమ సమస్యల పరిష్కారం పట్ల జాప్యం చేస్తోందని నిరసిస్తూ సిమెంట్ లోడింగ్‌ను నిలుపుదల చేశారు. మూడు గంటల పాటు ఆయన సిమెంట్ లోడింగ్ పనులను నిలిపివేయించారు. అనంతరం ఆయన కంపెనీ హెచ్ఆర్ ఆవరణలో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. కొన్ని కార్మిక సంఘాలు తమ ఎన్నికల దాహాన్ని తీర్చుకోవడానికి తమ యాజమాన్యంపై ఎలక్షన్లు పెట్టాలంటూ ఒత్తిడి తీసుకు వస్తున్నాయని ఆయన ఆరోపించారు. గతంలో కొన్ని కార్మిక సంఘాలు కాలపరిమితి ముగిసి సంవత్సరాల తరబడి ఉన్నాయని, కానీ తమ యూనియన్ కాలపరిమితి ముగిసి కేవలం తొమ్మిది రోజులు మాత్రమే అవుతుందని, ఇంకా మా సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తోటి కార్మిక సంఘాలు కార్మికులకు తోడుగా ఉండాల్సింది పోయి తమ ఉనికి కోసం పోరాడటం గతంలో ఎప్పుడూ జరగలేదని ఆయన ఆరోపించారు. యాజమాన్యం తమ సమస్యల పరిష్కారం విషయంలో జాప్యం చేస్తుందని ఆయన ఆరోపించారు. గత రెండు సంవత్సరాల నుంచి తాము అన్ని విధాలుగా సహకరిస్తున్నప్పటికీ తమ సమస్యల పరిష్కారంలో యాజమాన్యం తాత్సారం చేస్తుందని ఆయన ఆగ్రహించారు. ఇందుకు నిరసనగానే శుక్రవారం లోడింగ్ నిలుపుదల చేసినట్లు ఆయన తెలిపారు. యాజమాన్యం తమ సమస్యల విషయంలో పూర్తి స్థాయిలో సహకరించాలని ఎన్నికలు పెట్టాలనేటువంటి ఆలోచనను విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల కోసం తాముశాంతి యుతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా తమ పోరాటాన్ని చేపట్టాల్సిన పరిస్థితి రావద్దని కోరుకుంటున్నామని సూర సమ్మయ్య పేర్కొన్నారు. అనంతరం ఆయన కంపెనీ ప్లాంట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి, హెచ్ఆర్ వైస్ ప్రెసిడెంట్ గోవింద రావుతో సమస్యల పరిష్కారం కోసం చర్చలు జరిపారు. అనంతరం వారు వారం రోజుల పాటు గడువు కోరడంతో తమ పోరాటాన్ని నిలిపి, యాజమాన్యంకు సహకరించేందుకు సూర సమ్మయ్య హామీ ఇచ్చారు.

## బ్లడ్ డోనేషన్ నేపథ్యంలో విద్యార్థుల ర్యాలీ

పాలకుర్తి, ప్రభాతవార్త.



పెద్దపల్లి సబ్ డివిజన్ పోలీసులు అక్టోబర్ 2వ తారీఖున పెద్దపల్లి కాలేజీ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన మెగా బ్లడ్ క్యాంప్ శిబిరాన్ని విజయవంతం చేయాలంటూ బసంతనగర్ ఎస్ఐ చలువ వెంకటేష్ విజ్ఞప్తి మేరకు స్థానిక యూనివర్సల్ పాఠశాల విద్యార్థులు శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. రక్తదానం వద్ద మరొకరికి ప్రాణదానం చేకూరుతుందని, కాబట్టి ప్రతీ ఒక్కరూ ఈ రక్తదానం చేయాలని విద్యార్థులు నినాదాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అన్ని వర్గాల వారు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి యూనివర్సల్ పాఠశాల కరస్పాండెంట్ ఇలియాజ్ నేతృత్వం వహించారు.

## భవిష్యత్‌లో పొరపాట్లను సరి చేసుకోవాలి

**- డిఆర్‌డిఎ పిడి శ్రీధర్**

పాలకుర్తి, ప్రభాతవార్త.

మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావేదిక నిర్వహించారు. జిల్లా డిఆర్‌డిఏ పిడి శ్రీధర్‌ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 2020 నుంచి 2023 వరకు మండలంలోని 20 గ్రామాల్లో ఉపాధి హామీ పనుల కింద జరిగిన పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా 38వేల రూపాయల తేడాను సోషల్ ఆడిటింగ్ అధికారులు గుర్తించారు. భవిష్యత్‌లో ఇలాంటి పొరపాట్లు జరగకుండా నిబంధనల మేరకు పనులు నిర్వహించాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ షబ్బీర్ పాషా, ఉపాధి హామీ ఏపిఓ కొమురయ్య,మండల పరిషత్ అధికారులు ప్రవీణ్ రావు, దాడి శ్రీనివాస్, సంపత్, సమ్మయ్య, అఖిల తదితరులున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన జనగాం రాములు, అంతర్గాం గ్రామానికి చెందిన మండల వెంకటి, జంగ ఆశయ్య, సంఘం పెల్లి గ్రామానికి చెందిన పుదరి రెడ్డి,జగిత్యాల పట్టణ 45వ వార్డుకి చెందిన మాన్పూరి లక్ష్మి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వెంట గ్రామ,పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ఆయుష్మాన్‌భవ ఆరోగ్య మేళ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని కోరుట్ల ఏరియా ఆస్పత్రిలో ఆయుష్మాన్‌భవ ఆరోగ్య మేళ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ మేళాను మున్సిపల్ ఛైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, 32వ వార్డు కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణలు ప్రారంభించారు. జగిత్యాల మెడికల్ కళాశాలకు సంబంధించిన పలు విభాగాల 5గురు వైద్యులు జనరల్ ఫిజీషియన్, ఎంఎస్ ఆప్తమాలజీ, పీడియాట్రిషన్, ఎంఎస్ ఎన్‌టీ, ఎంఎస్ గైనిక్, ఎంఎస్ జనరల్ సర్జన్, సైకియాటిస్ట్‌లు సుమారు 4వందల మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ సమియొద్దీన్, సూపర్‌వైజర్ సునీతారాణి, వైద్యులు లావణ్య, శ్రీలక్ష్మీ, జగదీశ్వర్, వేణుగోపాల్, శ్రావణ్, వినోద్, శ్రీనివాస్, జగిత్యాల మెడికల్ కళాశాల వైద్యులు శ్రీవల్లి, వరుణ్‌కృష్ణ, శ్రీవాణి, నేత్ర, ప్రణయ్, హర్షవర్ధన్, అనూష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్లీన్ అండ్ గ్రీన్

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, కోరుట్ల మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా కళాశాలలో ఆవరణలో విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులు మున్సిపల్ సిబ్బంది పారలతో గడ్డిని తొలగించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జిందం రాజేష్, ఎన్ఎస్ఎస్ పీఓ ఎం.గంగా ప్రసాద్, శ్రీనివాస్, సుబ్రమణ్యం, వంశీ, నిషాంత్, ఫాతిమా, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## రిటైర్డు కార్మికులకు రావాల్సిన ఏరియర్స్ చెల్లించాలని వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి సంస్థ 11వ వేజ్‌బోర్డులో రిటైర్డు కార్మికులకు రావాల్సిన ఏరియర్స్ అమౌంట్‌ను వెంటనే చెల్లించాలని సంస్థ డైరెక్టర్ పాను హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో శుక్రవారం సింగరేణి కార్మిక సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి కలిసి వినతి పత్రాన్ని శుక్రవారం అందజేశారు. తప్పకుండా త్వరలోనే చెల్లిస్తామని ఈ సందర్భంగా డైరెక్టర్ హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఆయన వెంట సంఘం ఉపాధ్యక్షులు కోమల శ్రీనివాస్ తదితరులున్నారు.

# చిన్నాపూర్‌లో డబుల్ బెడ్‌రూంల రగడ

- గ్రామసభను బహిష్కరించిన గ్రామస్తులు
- అర్హులకు ఇండ్లు ఇస్తలేరు
- బంగళాలు ఉన్నోడికి డబుల్‌బెడ్ రూంలా...?
- తహశీల్దార్‌లను నిలదీసిన చిన్నాపూర్ వాసులు

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామంలో శుక్రవారం డబుల్ బెడ్‌రూం ఇండ్ల రగడతో గ్రామ సభను బహిష్కరించి తహశీల్దార్ అధికారులను గ్రామస్తులు తిప్పి పంపించారు. చిన్నాపూర్ గ్రామంలో 39 డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించారు. వాటి పంపిణీ కోసం 28 మంది అర్హుల జాబితాతో బుగ్గారం తహశీల్దార్ మాజిద్, ఇటీవల బదిలీపై వెళ్లిన తహశీల్దార్ ఫారుక్, వారి సిబ్బంది చిన్నాపూర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ దమ్మ లతశ్రీనర్సింగం అధ్యక్షతన గ్రామ సభ ఏర్పాటు చేశారు. అర్హులైన నిరుపేదలు మాకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఎందుకు ఇవ్వడం లేదని అధికారులను నిలదీశారు. మీకు ఇండ్లు ఉన్నట్లుగా సమగ్ర సర్వే ఆన్‌లైన్‌లో నమోదు అయ్యాయని, ఆ సాంకేతిక కారణాలు హైదరాబాద్ నుండి ప్రభుత్వం తొలగించాక ఇస్తామని అధికారులు తెల్చి చెప్పారు. ప్రస్తుతం 28 మంది అర్హులు ఉన్నారని, వారి జాబితాను ప్రకటించారు. ఇందులో బంగళాలు ఉన్నోడికి డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఎలా మంజూరు చేశారని అధికారులపై గ్రామస్తులు, లబ్ధిదారులు మండిపడ్డారు. వెంటనే వారి పేర్లను తొలగించి, ఇండ్లు లేని మా నిరుపేదలకు ఇవ్వాలని మొరపెట్టుకున్నారు. అప్పటిదాకా ఈ 28 మంది జాబితా వారికి ఇండ్లు ఇవ్వనీయమని గ్రామస్తులు ఖరాఖండిగా అధికారులకు తేల్చి చెప్పిగ్రామ సభను బహిష్కరించారు. చేసేదేమి లేక అధికారులు వెనుదిరిగి వెళ్లారు.

**ఉన్నతాధికారులకు సమాచారం ఇస్తాం**

**-తహశీల్దార్ మాజిద్**

ఇట్టి సమస్యపై వివరణ కోరగా బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామ డబుల్‌బెడ్ రూం ఇండ్ల సమస్య వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిపూర్తి వివరాలతో కూడిన సమాచారం నివేదిక రూపంలో ఇస్తామని తహశీల్దార్ మాజిద్ తెలిపారు. ఉన్నతాధికారుల నిర్ణయం మేరకే తదుపరి నిర్ణయం, డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ జరుగుతుందని ఆయన అన్నారు.

# ఆటో కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తా

**-సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

ధర్మపురి, ప్రభాతవార్త :

ప్రస్తుతం ఆటో డ్రైవర్లు చాలామంది చాలీచాలని ఆదాయంతో కుటుంబాలను పోషిస్తూ, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, ఆటో కార్మికుల సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గానికి చెందిన ఆటో డ్రైవర్లకు శుక్రవారం హెల్త్‌కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు ఏదైనా ఆరోగ్య ఇబ్బందులు ఎదురైతే ఒకవైపు డ్యూటీ మానేయాల్సి రావడంతో ఆరోజు ఆదాయం కోల్పోతారని, అలాగే మరోవైపు వైద్యం కోసం ఖర్చు చేయాల్సి వస్తుందని దాంతో వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. వారి సమస్యల్ని గుర్తించి ఏదైనా కొంతసాయం అందించాలనే ఉద్దేశ్యంతో హెల్త్‌కార్డులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. సేవా కార్యక్రమాలు ఎల్‌ఎం కొప్పుల ట్రస్ట్ ద్వారా చేయడం జరుగుతుందని, హెల్త్‌కార్డుల ద్వారా కార్డు హోల్డర్‌కు ప్రమాద భీమా రూ.1 లక్ష వరకు ఉంటుందని, ఏదైనా అనారోగ్యం ఏర్పడితే వైద్యం కోసం హైదరాబాద్, కరీంనగర్, జగిత్యాల, మంచిర్యాల, తదితర పట్టణాల్లో కార్పొరేట్ ఆసుపత్రుల్లో సైతం వైద్యం చేయించు కోవచ్చని, కార్డు కలిగి ఉన్న వారికి వైద్య ఖర్చుల్లో40 శాతం మినహాయింపు ఉంటుందని, మిగితా 60 శాతం మాత్రమే చెల్లిస్తే సరిపోతుందని అన్నారు. ఈ కార్య క్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పిటిసి సభ్యురాలు బత్తిని అరుణ, ఎంపిసి చైర్మన్ అయ్యోరి రాజేష్, ఆటో యూనియన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# అక్టోబర్ 3న మంత్రి కెటిఆర్ జగిత్యాలకు రాక

**-ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

ఐటి పురపాలక శాఖమంత్రి కెటిఆర్ జగిత్యాలలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పంపిణీ, పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి అక్టోబర్ 3న రానున్న నేపథ్యంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లను పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా డబుల్‌బెడ్‌రూం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణ, అర్బన్ హౌసింగ్ కాలనీ కెసిఆర్ నగర్‌లో డబుల్‌బెడ్ రూం ఇండ్ల నిర్మాణం దాదాపు పూర్తయిందని నిజమైన అర్హులకే డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయిస్తామని, అధికారులు చర్యలు చేపట్టా రని, ఇది వరకే 3500 మందిని ఎంపిక చేశామని అన్నారు. రిజర్వేషన్ ప్రకారం ఇళ్ల ఎంపిక ప్రక్రియ చేస్తున్నామని అర్హులు అందరికీ డబుల్‌బెడ్ రూం ఇండ్లు మంజూరు అవుతాయని ఆందోళన పడవద్దని అన్నారు. ఇంకా ఎవరైనా అర్హులు అయి ఉండి రానివారికి రెవెన్యూ అధికారుల చేత సర్వే చేపిస్తున్నామని ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్ ఈఈ రహమాన్, డిఈ మిలింద్, రాజేశ్వర్, ఏఈలు ఉన్నారు.



# వెల్గటూర్ మండలంలో పిఎస్ఆర్ సుడిగాలి పర్యటన

వెల్గటూర్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలంలో మాజీ ఎంపిపి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిఎస్ఆర్ శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వెల్గటూర్ మండల కేంద్రంలోని హనుమాన్ యూత్, వీరనాని యూత్, బాల్ గణేష్‌యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలువినాయక మండపాలను పిఎస్ఆర్ సందర్శించి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుడి మండపాల నిర్వాహకులు పిఎస్ఆర్‌ను ఘనంగా శాలువాతో సత్కరించారు. అంతకుముందు హనుమాన్ యూ త్ సభ్యులు పిఎస్ఆర్‌కు బైక్ ర్యాలీతో మండపం వరకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎండపల్లి పిఎసిఎస్ చైర్మన్ గూడ రామ్‌రెడ్డి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని, అంబారిపేట గ్రామానికి చెందిన ముడిమడుగుల పోచయ్య, ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుం బాన్ని రాష్ట్ర నాయకులు పిఎస్ఆర్ పరామర్శిం చారు. పోచయ్య కుటుంబానికి ఆర్థికసాయంగా రూ.10వేలు వారి కుటుంబానికి అందజేశారు. అనంతరం నూతనంగా నిర్మించిన పాతగూడూర్ గ్రామ పంచాయతీని కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. జెడ్పిటిసి బి.సుధా రామస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, వల్లూరి రామచంద్రంగౌడ్, సింహాచలం జగన్, కొంగల జగదీశ్వర్‌రెడ్డి, కొంగల చంద్రారెడ్డి, గాజుల సతీష్, కొప్పుల సురేష్‌పదిర నారాయణ రావు, రామ్‌దేనికోటయ్య, బంద్ర గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## గర్భిణీలు, తల్లులకు పోషకాహారం పంపిణీ

కొడిమ్యాల, ప్రభాతవార్త :



అంగన్వాడీ టీచర్లు సమ్మెలో ఉండడంతో కొడిమ్యాల మండలం హిమ్మత్‌రావుపేట గ్రామంలో గురువారం స్థానిక సర్పంచ్ పునుగోటి కృష్ణారావు చేతుల మీదుగా అంగన్వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భవతులకు, తల్లులకు, కోడిగుడ్లు, పాలు, బియ్యం, పప్పు, నూనె, బాలామృతం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవనీత, అంగన్వాడీ సూపర్వైజర్ ఉమ, వివోఏ అనిత, సిఏ రమ, తదితరులు ఉన్నారు.

## నారాయణరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

ఎండపల్లి, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన సింగిల్ విండో అధ్యక్షులు గూడ రాంరెడ్డి తండ్రి మాజీ పట్వారీ గూడ నారాయణరెడ్డి అనారోగ్యంతో బుధవారం రోజున మృతి చెందగా శుక్రవారం రోజున పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి రాంరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే గ్రామానికి చెందిన పేరం రాజయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్సీ వెంట వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్‌రెడ్డి, గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్‌రెడ్డి, డి.రాజిరెడ్డి, తాటిపర్తి అంజిరెడ్డి, పోరెడ్డి రామ నారాయణరెడ్డి, పత్తిపాక శ్రీధర్, సింగతి వెంకటస్వామి, ఎనగందుల గంగయ్య, మన్నె జితేందర్, సింగతి శ్రీనివాస్, వేనంక శ్రీనివాస్, నల్ల తిరుపతి, నేరెళ్ల బుచ్చయ్య, సంఘ శ్రీనివాస్, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుడు పిఎస్ఆర్ సుడిగాలి పర్యటన

ఎండపల్లి, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని పాతగూడూర్ గ్రామ ముద్దుబిడ్డ, టిఆర్ఎస్‌పార్టీ రాష్ట్రనేత, ఈ ప్రాంత బాబు పొనుగోటి శ్రీనివాసరావు శుక్రవారం రోజున ఎండపల్లి మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. కార్యక్రమంలో భాగంగా రాజారాంపెల్లిలోని పిఎస్ఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద మొక్కులు చెల్లించుకుని నిర్వాహకులను సన్మానించి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం కొండాపూర్‌లో ఇటీవల మృతి చెందిన గ్రామ మాజీ పట్వారి గుండ నారాయణ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం స్వగ్రామం పాతగూడూర్ వెళ్లి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన ఆర్పీలు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :

జగిత్యాల మున్సిపల్ ఆర్పీలు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను మోతె రోడ్డు పార్టీ కార్యాలయంలో కలిసి ముఖ్యమంత్రి కెసిఆర్, ఆర్పీల జీతాలు 2 వేలు పెంచిన సందర్భంగా ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపారు.

# వికలాంగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- వికలాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్ల పంపిణీ**
**-మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

మానకొండూర్, ప్రభాతవార్త :



వికలాంగుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాల కిషన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహిళలు, పిల్లలు, వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన బ్యాటరీ ట్రైసైకిళ్ల ఉచిత పంపిణీ కార్యక్రమానికి సుడా చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావుతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి మాట్లాడుతూ తెలంగాణ వికలాంగుల కోపరేటివ్ కార్పొరేషన్, అలింకో వారి సహకారంతో 30మంది దివ్యాంగులకు ట్రైసైకిళ్లను, ఇద్దరు వికలాంగులకు ఆర్థిక సహాయం పథకం ద్వారా 50వేల రూపాయల చొప్పున చెక్కులను అందజేసినట్లు తెలిపారు. వికలాంగులకు రూ.4000చొప్పున పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. వికలాంగుల ఆర్థిక బలోపేతానికి ఎన్నోపథకాలను ప్రవేశపెట్టామని, ఆర్థిక చేయుతకు రుణసదుపాయాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రామంచ గోపాల్‌రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, ఎలగందుల సుదర్శన్, రామిడి శ్రీనివాస్‌రెడ్డి, పిట్టల మధు, శ్యాంసోన్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఐసిడిఎస్ సిడిపిఓ సబితాకుమారి, అలిం కో ఇంచార్జి ప్రశాంత్, ఇంచార్జ్ ఎంపీడీవో రాజేశ్వర్‌రావు, టిఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# రుణాలు సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి కృషిచేయాలి

మానకొండూర్, ప్రభాతవార్త :



రుణాలు సకాలంలో చెలించి సంఘం సభ్యులు అభివృద్ధికి కృషిచేయాలని ఊటూర్ ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం అధ్యక్షుడు ముద్దసాని ప్రదీప్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఊటూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం లక్ష్మీపూర్ గ్రామంలో నిర్వహించారు. ముందుగా సీఈవో రవీందర్ సర్వసభ్య సమావేశం ఎజెండాను చదివి వినిపించారు. ఈసందర్భంగా సమావేశంలో ఊటూర్ సొసైటీ అధ్యక్షుడు ముద్దసాని ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ ఊటూర్‌సొసైటీ సంఘం సభ్యుల సహకారంతో అభివృద్ధిలో జిల్లాలోనే 10వ స్థానంలో నిలిచిందన్నారు. సంఘ సభ్యులు సహకరిస్తే సంఘాన్ని మరింత అభివృద్ధి దిశలో తీసుకువెళ్తామన్నారు. వెల్దిలో 3ఎకరాల 20గుంటల భూమి, రంగపేటలో 1ఎకరం 20గుంటల విలువగల భూమిని సొసైటీకి ప్రభుత్వం అందించడం జరిగిందని తెలిపారు. లక్ష్మీపూర్‌లో కొనసాగుతున్న డీజిల్, పెట్రోల్‌పంపు కంజూమర్ నుండి కమర్షియల్ పంపుగా మారనుందని, బంకు నష్టాలలో కొనసాగుతుందని అందువల్లె బంకును బంద్ చేయడం జరిగిందని కొద్దిరోజులపాటు రైతులు సహకరించాలని కోరారు. వెల్ది, రంగపేట సరిహద్దులో నూతన పెట్రోల్ బంకు, పార రైస్‌మిల్, షాపింగ్‌మాల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సంఘం సభ్యులకు కర్షక మిత్రాద్వారా నూతనంగా రుణాలను అందిస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సొసైటీ పరిధి గ్రామాల పరిధిలోని ప్రజలు, రైతులకు అందుబాటులో ఉంటే విధంగా జనరిక్ మందులషాపును ప్రారంభించి, దీర్ఘకాల సేవలను తీసుకురానున్నట్లు తెలిపారు. రైతులు పంటపొలాలకు డ్రోన్ ద్వారా స్ప్రే చేసుకునేందుకు నాబార్డ్ వారు రూ.15లక్షల విలువగల డ్రోన్(యంత్రం), అలాగే ఓవాహానాన్ని సొసైటీకి అందించనున్నట్లు తెలిపారు. ఎరువులు, ఫర్టిలైజర్స్, సొసైటీలోనే రైతులు కొనుగోలు చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో రైతులకు మరింత సేవలందించి సంఘాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు. సంఘ సేవలను సద్వినియోగం చేసుకొని రైతులు అభివృద్ధి చెందాలన్నారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరను రైతులు పొందాలన్నారు. రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మవద్దని సొసైటీలోనే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. సంఘం ఆధ్వర్యంలో అందించే రుణాలను ప్రతిఒక్క సభ్యుడు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన తమ దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారం కోసం కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు ఎడ్ల సతీష్, డైరెక్టర్లు ఎర్ర మల్లయ్య, మండల సంపత్‌రెడ్డి, జనత లక్ష్మీదేవులు, కొత్త రామ్‌రెడ్డి, వడాల చక్రవర్తి, కంకణాల నరసింహారెడ్డి, రేపాక భాగ్యమ్మ, మల్లేష్, సీఈవో మిట్టపల్లి రవీందర్, అసిస్టెంట్ సీఈవో స్వామిరెడ్డి, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## బిజెపిలో ప్రముఖ వైద్యుడు డాక్టర్ చిట్నేని రఘు చేరిక

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త.



మెట్‌పల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ చిట్నేని రఘు శుక్రవారం ఎంపీ అరవింద్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ చేరికల కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీలు అమలు కాక ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఎంపీ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ సుఖేందర్ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, మర్రి పోచయ్య, ఆకుల లింగారెడ్డి, నరేందర్ రెడ్డి, చింతల శ్రీకర్ గౌడ్, పత్తిగుంటుకు రవి, చెట్లపల్లి దేవేందర్‌గౌడ్, తొంగటి రమేష్, గడ్డం శివారెడ్డి, గంగారెడ్డి, పెండెం లింబాద్రి, పిన్నంశెట్టి శంకర్ తదితరులున్నారు.

## జడ్పీ చైర్మన్‌ను ఘనంగా సన్మానించిన ముత్తారం ప్రజా ప్రతినిధులు

ముత్తారం, ప్రభాతవార్త.



మంథని నియోజక వర్గంలో పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్ర పలిమేల మండలం సర్వాయిపేట గ్రామంకు శుక్రవారం చేరుకుంది. ఈ సందర్భంగా యాత్ర 100 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా ముత్తారం మండల ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నూనె కుమార్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు అల్లం తిరుపతి, ఎంపిటిసిలు బియ్యాని శ్యామల సదానందం, ఒడ్డె తిరుమల తిరుపతి, మండల సర్పంచ్‌లు సతీష్, మహేందర్, సంపత్ రావు, గాదం స్రవంతి శ్రీనివాస్, ఉప సర్పంచ్ స్వప్న బాలయ్య, నాయకులు రవి, నవీన్‌లు కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇలానే యాత్ర విజయవంతంగా కొనసాగాలని, రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో మంథని నియోజక వర్గం నుంచి గెలుపొందాలని వారు ఆకాంక్షించారు.

# మెట్‌పల్లి వార్త

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త.



వేములవాడ ఎమ్మెల్యే చిన్నమనేని రమేష్‌బాబు సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి 26,500 రూపాయల చెక్కును కైర గౌతమికి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు, కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, నాయకులు మారాటి మల్లిక్, పత్తిపాక వెంకటేష్, లింగాల మల్లయ్య, మార్త గంగాధర్, మర్రి రాములు, మర్రి లక్ష్మీరాజం, మొగిలి, పోతరాజు నాగేష్, లక్కర్సు రాజేశం, పులి నారాయణ, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే రసమయి, జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని లింగాపూర్ గ్రామసర్పంచ్ పోల్సాని మురళీధర్‌రావు మాతృమూర్తి పోల్సాని చొక్కమ్మ ఇటీవల మృతిచెందగా, గురువారం మురళీధర్‌రావు తల్లి ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ కర్ణాకర్‌రావు, జడ్పీటీసీలు తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్, సర్పంచ్‌లు రామంచ గోపాల్‌రెడ్డి, కల్వకుంట్ల రంజిత్‌రావు, బిఆర్ఎస్ శంకరపట్నం మండల అధ్యక్షుడు గంట మహిపాల్, బిఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జ్ గుర్రం కిరణ్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు సతీష్‌రెడ్డి, గాలిపెల్లి సురేందర్ పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆర్‌పిల వేతనాలను పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌తో కలిసి ఆర్‌పిలు శుక్రవారం గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ గత ప్రభుత్వాల పాలనలో మహిళలు ఆర్థిక అభివృద్ధి కోసం పథకాలు లేకుండా, మహిళలు జీవన విధానం ఇంటికే పరిమితమై ఉండేదని, తెలంగాణ ఏర్పాటుక ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో మహిళలు సైతం కుటుంబ పోషణలో భాగస్వాములు అయ్యే విధంగా ప్రోత్సహించడంతోపాటు వారి సంక్షేమానికి కృషి చేస్తున్నారని అన్నారు. మహిళలకు బిఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలిచి, మరోమారు అధికారంలోకి తీసుకు రావాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్, నాయకులు పిటి.స్వామి, నారాయణదాసు మారుతి, పిల్లి రమేష్, రజనీ శారద, స్వర్ణ, రాజకుమారీ తదితరులున్నారు.

# నియోజకవర్గంలో నారాయణరెడ్డి విస్తృత పర్యటనలు

**-అధిష్టానం ఆశీస్సులు చల్లా కు దక్కేనా...?**

రామగిరి-ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించిన బీఆర్ఎస్ అధిష్టానం.అసమ్మతి నాయకులను ఒక్కొక్కరిని హైదరాబాద్ కు పిలిపించుకొని బుజ్జగింపుల కార్యక్రమానికి పూనుకున్నారు.పార్టీకోసం పనిచేయండి మీకు మేమున్నామంటూ మంత్రి కేటీఆర్ భరోసా ఇస్తున్నారు.ఇప్పటికే మంథని బీఆర్ఎస్ టికెట్ ఆశిస్తున్న చల్లా నారాయణరెడ్డి తో పాటు మరికొంత మంది అసమ్మతి నేతలను హైదరాబాద్ ప్రగతి భవన్ కి పిలిపించుకొని కేటీఆర్ మాట్లాడడం జరిగింది.అధిష్టానం మాట్లాడుతున్నప్పటికి నియోజకవర్గంలో ఆధిపత్యం కోసం దూకుడు కొనసాగిస్తున్నారు చల్లా నారాయణరెడ్డి.ఈ సందర్భంలో భాగంగా రామగిరి మండలంలో పలు శుభకార్యాలు, పరామర్శలు,నూతన గృహప్రవేశ కార్యక్రమాలు, నూతన ఆలయాల ఏర్పాటు కార్యక్రమాల్లో పాల్గొని ఆర్థిక సహాయాలు,విరాళాలు అందజేసున్నారు.అయితే ఇప్పటికే మంథని బీఆర్ఎస్ టికెట్ జెడ్పీచైర్మన్ పుట్ట మధు,కాటారం సింగిల్ విండో చైర్మన్,మాజీ జెడ్పీటీసీ సభ్యుడు చల్లా నారాయణరెడ్డి పోటీపడగా గత నెల 21న బీఆర్ఎస్ అధిష్టానం రాష్ట్రంలో 115 మంది అభ్యర్థులను ఖరారు చేసింది. మంథని లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు మరోసారి అధిష్టానం అవకాశం కల్పించిన విషయం తెలిసిందే.దీంతో పుట్ట మధు మద్దతుదారులు హర్షం వ్యక్తం చేయగా, నారాయణరెడ్డి వర్గం మాత్రం కొంచెం నిరాశకు గురైనప్పటికి మళ్ళీ జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు. నారాయణరెడ్డి ఏమాత్రం సంకోచించకుండా ఇంకా ప్రచారం రెట్టింపు చేసే ఉద్దేశంలో భాగంగా తన వ్యక్తిగత అనుచరులతో, అసమ్మతి నాయ కులతో ఏకమై భవిష్యత్ కార్యచరణకు పూనుకున్నారు.ఈ క్రమంలోనే చల్లా నారాయణరెడ్డి కాటారంలో ఈ నెల 3న



తన మద్దతుదారులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి విశేష స్పందన లభించింది.దీంతో చల్లా మద్దతు దారుల్లో ఆశలు రేకెత్తాయి. చల్లా కు అధిష్టానం నుండి పిలుపు మరోవైపు హైదరా బాద్ లో నారాయణరెడ్డి మద్దతుదారులతో సమావేశాల మీద,సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు.ఇప్పటికే పలుమార్లు ప్రగతి భవన్ లో కేటీఆర్ ను కలిసిన చల్లా ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధిష్టానం మద్దతు తనకు పూర్తిగా ఉందని చల్లా ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు పుట్ట మధు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజా ఆశీర్వాద పాదయాత్ర జోరుగా కొనసాగిస్తున్నారు. ఏదిఏమైనప్పటికి అధిష్టానం ఇచ్చిన మాటకి కట్టుబడి ఉంటుందో ఇద్దరి మధ్య రాజీ కుదుర్చుతుందో వేచిచూడాల్సిందే.

# బిజెపి, కాంగ్రెస్ పార్టీలు దొందు దొందే

**- ఎమ్మెల్యే రసమయి బాల కిషన్**

**శంకరపట్నం, ప్రభాత వార్త:**

కాంగ్రెస్, బిజెపి రెండు పార్టీలు ఒకటేనని ఎమ్మెల్యే రసమయి బాల కిషన్ ఆరోపించారు. శంకరపట్నం మండల పరిధిలోని అంబాల్‌పూర్ గ్రామానికి చెందిన పలు సంఘ భవనాల శిలా ఫలకాల శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.... డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరును కొందరు రాజకీయ లబ్ధికోసం వాడుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. రాజకీయాల కోసమే బిజెపి, కాంగ్రెస్ వాడుకుంటున్నాయని పేర్కొన్నారు. అంబేద్కర్ ఒక గొప్ప దైవమని, రాజ్యాంగ నిర్మాత అని కొనియాడారు. అంబేద్కర్ రాజ్యాంగం వల్లే తెలంగాణ వచ్చిందని తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తిని తీసుకుని కేసీఆర్ దళిత, బహుజన వర్గాలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నాడని ఆయన అన్నారు. సర్వాయి పాపన్న దళిత బహుజన వర్గాల కోసం ఎంతో పోరాడుతున్నారని అన్నారు. అనంతరం బిఆర్ఎస్ అధ్యక్షులు జీవి రామకృష్ణ మాట్లాడుతూ.... అన్ని ప్రాంతాల కంటే ఇక్కడ వీరుల త్యాగాలను స్మరించుకునే పద్ధతిలో విగ్రహాలను, దైవ సంభూతిని ఉండేందుకు దేవత విగ్రహాలను ఉండడం చాలా అరుదైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపిపి పులికోట రమేష్, మార్కెట్ వైస్ చైర్మన్ చౌడమల్ల వీరస్వామి, ఎస్‌సి, ఎస్‌టి ఫోరం అధ్యక్షులు బోయిన కొమురయ్య, సర్పంచ్ ముంజ వసంత వెంకటేశం, ఎంపిటిసి గాండ్ల తిరుపతి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పల్లె సంజీవ రెడ్డి, మండల అధ్యక్షులు గంట మైపాల్,



ఉప సర్పంచ్ మట్టి రవి, కో ఆప్షన్ మెంబర్ కాంతాల మల్లారెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం మెరుగు శ్రీనివాస్, అంతడుపుల సతీష్, ఆడెపు ఒదెలు, సముద్రాల సంపత్, సముద్రాల రాయమల్లు దామెర సతీష్, చంద్రం, అంజి, రమేష్, మల్లేష్, అశోక్, మల్లేష్, ప్రవీణ్, సదానందం, అశోక్, రాజయ్య, రాజ్ కుమార్, నవీన్, సంజీవ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి మానవత్వం చాటుకున్న ఆదర్శ యూత్

**రుద్రంగి, ప్రభాత వార్త:**



రుద్రంగి మండల కేంద్రంలో ఓ నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి మరో సారి ఆదర్శ యూత్ సభ్యులు మానవత్వం చాటుకున్నారు. రుద్రంగి మండల కేంద్రానికి చెందిన పీసరి భూమానందం అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ గత నాలుగు రోజుల క్రితం మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉండగా కడుపేద రికంతో బాధపడు తున్న సంఘటన చూసి చలించిపోయిన ఆదర్శ యూత్ సభ్యులు ఆ కుటుంబానికి అండగా నిలిచారు. వారి కుటుంబ పోషణకు కొంతైన సహ యం చేయాలనే ఉద్దేశ్యంతో ఆదర్శ యూత్ సభ్యులు రూ. 25 వేలు అలాగే చింతల పల్లి చిన్న గంగారెడ్డి తన వంతుగా 5వేల రూపాయలను గల్ఫ్ నుండి ఆదర్శ యూత్ సభ్యులకు పంపగా మొత్తం 30వేల రూపాయలను ఆదర్శ యూత్ సభ్యులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆదర్శ యూత్ సభ్యులు మాట్లాడుతూ.... అనారోగ్యంతో తండ్రి చనిపోవడంతో ఇద్దరు కూతుళ్ళ పరిస్థితి దయనీయంగా మారిందని తెలుసుకుని తమ వంతుగా ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. వారి భవిష్యత్తు కోసం దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# సంజీవని హస్పిటల్ ఆధ్వర్యంలో ఘనంగా వరల్డ్ హార్ట్ డే

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

శుక్రవారం వరల్డ్ హార్ట్ డే సందర్భంగా సంజీవని మల్టి స్పెషాలిటీ హాస్పిటల్, జమ్మికుంట వారి ఆధ్వర్యంలో స్థానిక కాలేజ్ గ్రౌండ్ లో మూడు కిలోమీటర్ల నడక వాలకాతాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఊడుగుల సురేష్ ఎండి. జనరల్ ఫిజిషియన్ ఐఎంఎ జనరల్ సెక్రటరీ మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో ప్రజలు గుండె నొప్పులతో ఆకస్మాత్తుగా మరణిస్తున్నారని, దానికి గల కారణాలు అధిక బిపి, షుగర్, కొలెస్ట్రాల్, ఊబకాయం అధిక ఒత్తిడితో కూడిన జీవనశైలి అంతేకాకుండా ధూమపానం, మద్యపానం, శారీరక శ్రమలేని విశ్రాంత జీవితాలేనని వివరించారు. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే ప్రతిరోజు కనీసం 30 నుండి 50 నిమిషాల పాటు వ్యాయామం చేయాలని, ఒత్తిడిలేని జీవితాన్ని గడపాలని, ధూమపానం మానేయాలని సూచించారు.




రాజన్న సిరిసిల్ల వార్త

# కొనసాగుతున్న గణేష్ నిమజ్జనం

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



పట్టణంలో రెండవ రోజు లంబోదరుడి నిమజ్జనం కొనసాగుతుంది. మున్సిపల్ అధ్వర్యంలో మానేరు నదిలో ఏర్పాటు చేసిన బండలో రెండో రోజు బారి వినాయకులు నిమజ్జనం చేస్తున్నారు.ఎలాంటి అవాంచానియ సంఘటనాలు జరుగకుండా పోలీస్ అధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఇంకా 100 వినాయకులు నిమజ్జనంకు రావాలని అధికారులు తెలిపారు

# కొనసాగుతున్న అంగన్‌వాడి ఉద్యోగుల సమ్మె

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



సమస్యలు పరిష్కరించాలంటు పట్టణంలోని ఆర్డీవో కార్యలయం ఎదుట చేస్తున్న నిరవధిక సమ్మె 19వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలంటు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఉద్యోగ భద్రత,కనీస వేతనం కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి రాములు, జిల్లా అధ్యక్షురాలు చందన, మమత, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహంకు వినతి పత్రం అందజేసి ఆశా వర్కర్లు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



సమస్యలు పరిష్కరించాలని వినాయక విగ్రహంకు ఆశా వర్కర్లు నాయకులు వినాయక విగ్రహంకు శుక్రవారం అంబేద్కర్ చౌరస్తాలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వినాయకుడికి వినతి పత్రం అందజేడం జరిగిందని అన్నారు.పిక్స్ వేతనం 18వేలు,పిఎఫ్,ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని వినాయకుడికి విగ్రహంకు వినతి పత్రం అందజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు బదవేణి మంజుల, జయశీల,లత, గాయత్రి,లావణ్య, రుచిత,దేవలక్ష్మి, పద్మ, లక్ష్మి, వనిత, వరలక్ష్మి, స్వప్న ,రజిత, రుక్మిణి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు పథకానికి... చిల్లు పడింది

**- ఎంపిటిసితో పాటు ఆమె భర్త, మరో వందమంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా**

**- బిఎస్పిలో చేరడానికి ఏర్పాట్లు**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో 2021 ఆక్టోబర్‌లో జరిగిన ఉప ఎన్నిక దేశానికే హుజురాబాద్‌ను పరిచయం చేసింది. ఉప ఎన్నికల సందర్భంగా ఈటల రాజేందర్‌ను ఓడించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దళిత కుటుంబాలను హక్కున చేర్చుకోవడానికి దేశంలో ఎక్కడలేని సరికొత్త పథకాన్ని ప్రారంభిస్తున్న సమయంలో హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి 15మంది దళిత కుటుంబాలకు చెందిన డైరెక్టర్లను పథకం అమలు కోసం ఎంపిక చేసారు. ఆ ఎంపికలో ఒకరైనా జమ్మికుంట మండలం తనుగుల గ్రామానికి చెందిన వాసాల రామస్వామి బిఆర్ఎస్ సీనియర్ నేతకు నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నుండి ఆరోజు ఫోన్ వచ్చింది. మీరు ప్రజలకు చేరువైన వ్యక్తి, ప్రజాధారణ గల నాయకుడవు, దళితులు బాగుపడాలంటే నీలాంటి నాయకుడు దళితబంధు అమలులో ప్రధాన భూమిక పోషించాలి, రేపు ప్రగతిభవన్‌కు రావాలంటూ ఆనాడు సిఎం కేసిఆర్ ఆహ్వానించారు. ఈ రోజు బిఆర్ఎస్ పార్టీ కుల ప్రాతిపదికన అన్ని వర్గాల ప్రజలను నయవంచనకు గురిచేస్తున్నారని, హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ నేత అరాచకంగా వ్యవహరిస్తున్నారని, ఆయన తీరుకు మా మనస్సులు బాధపడ్డాయని, తీరు మార్చుకోవాలని పలుమార్లు విజ్ఞప్తులు చేసిన, బిఆర్ఎస్ నేత, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌కు విజ్ఞప్తులు చేసిన పట్టించుకోలేదని, వారి నిరంకుశ వైఖరికి దళితులం ఇమడలేకపోతున్నామని, శుక్రవారం జమ్మికుంటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తనుగుల ఎంపిటిసి వాసాల నిరోష, ఆమె భర్త వాసాల రామస్వామితో పాటు వందమంది క్రియాశీలక నేతలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, ఆ రాజీనామా పత్రాన్ని బోయినపల్లి వినోద్‌కుమార్‌కు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులకు పోస్టు చేసారు. ఈ సందర్బంగా రామస్వామి విలేకరులతో మాట్లాడుతూ విప్లవ గ్రూపుల్లో అజ్ఞాతవాసం చేసి, జనజీవన స్రవంతిలో కలిసిన తర్వాత 2004 నుండి బిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తగా జాయిన్ అయి, తన మొదటిసారి ఓటు హక్కు కూడా బిఆర్ఎస్ పార్టీకే వేసి, 20సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీకి, పార్టీ బలోపేతానికి కష్టించి తమ శ్రమను దారపోసామని, తెలంగాణ సాధనకోసం, ధర్నాలు, రాస్తారోకోలు, రైలు పట్టాలపై వంటవార్పులు ఎన్నో కార్యక్రమాలు చేసి ఈటల రాజేందర్‌ను ఆనాడు ఆరుసార్లు గెలిపిస్తే, ఆయన దళితులను దగా చేసారని, నయవంచనకు గురిచేసాడని రామస్వామి తీవ్రంగా దుయ్యబట్టారు. చివరకు ఎంపిటిసిగా పోటీచేస్తే పార్టీ భిఫాం ఇస్తానని చివరి నిమిషంలో ఈటల రాజేందర్ మోసం చేసారని, అయిన ప్రజల ఆశీస్సులతో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటిచేసి ఎంపిటిసిగా గెలిచామని, బిఆర్ఎస్ పార్టీమీద గౌరవంతో పార్టీలో ఆలాగే కొనసాగామని రామస్వామి వెల్లడించారు. ఆరుమాసాల క్రితం హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి తనను ఇంటికి పిలిపించుకుని బండ బూతులు తిట్టాడని, బిఆర్ఎస్ పార్టీని విడిచిపెట్టి నువ్వు ఏ పార్టీకి వెళ్లిన నీ అంతు చూస్తానని, భయభ్రాంతులకు గురిచేసాడని, దళితులం అన్న చిన్నచూపుతో అనిచివేతకు గురిచేస్తున్నాడని, ఆయన ఆగడాలు భరించలేక బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నామని, ఈ నెల 4వ తేదిన బహుజన సమాజ్ పార్టీ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సమక్షంలో 500మందికి పైగా బిఎస్పిలో చేరబోతున్నట్లు రామస్వామి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ధర్మారం మాజీ సర్పంచ్ పైడిపల్లి అంజయ్య గౌడ్, బిఆర్ఎస్ నాయకులు ఓల్లాల సాంబయ్య గౌడ్, మ్యాకమల్ల వెంకటేష్, రాచపల్లి సాగర్, పుల్యాల నరేష్, కొంగల కుమార్ యాదవ్, పొలు బిక్షపతి, జూపాక కృష్ణ, పంజాల దిలీప్ గౌడ్, మారపల్లి అజయ్ లతో పాటు 100 మంది అనుచరులు పాల్గొన్నారు.

**దళితబంధు పథకానికి చిల్లు పడింది..** హుజురాబాద్ నియోజకవర్గలో దళిత బంధు పథకాన్ని పైలేట్ ప్రాజెక్టుగా ఎంచుకుని, పథకాన్ని విజయవంతం చేయడానికి దళితులనే డైరెక్టర్లుగా నియామకం చేసారు. ప్రగతిభవన్‌కు వెళ్లి కేసిఆర్ ఆధిత్యం పుచ్చుకుని హుజురాబాద్ నియోజకవర్గంలో దళితబంధును విజయంతం చేయడానికి ప్రజా సంబంధాలు కలిగిన రామస్వామి, ఆయన అనుచరులు అర్హులైన దళితులందరికి దళితబంధు పథకాన్ని ఇప్పించి, ఆ యూనిట్లు రన్నింగ్‌లో కొనసాగడానికి శతవిధాల ప్రయత్నాలు చేసారు. ఆనాడు ఉప ఎన్నికలలో దళితుల ఓట్లను నమ్ముకుని విరోచిత పోరాటం చేసిన బిఆర్ఎస్ పార్టీ రేపు జరగబోయే సాధారణ ఎన్నికలలో హుజురాబాద్ నియోజకవర్గంలో వేలాది దళితుల ఓట్లు, బిఆర్ఎస్ పార్టీకి దళితులు అండగా నిలిచి గెలిపిస్తారు అన్న ధీమాతో బిఆర్ఎస్ అధిష్టానం భావిస్తున్నది, ఈ తరుణంలో దళితుల ఓట్లను ప్రభావితం చేయగల రామస్వామి, ఆయన అనుచర వర్గం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడం, హుజురాబాద్ నియోజకవర్గంలో దళితబంధు పథకానికి చిల్లు పడినట్లు అయింది.

# సహోకార సంఘం ద్వార 25 రకాల సేవలను అందిస్తాం

**- సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని - ప్రభాతవార్త :** సహోకార సంఘంద్వార త్వరలో 25రకాల సేవలను రైతులకు అందించేవిధంగా కేంద్ర సహోకార రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహోకారంతో తీర్చిదిద్దుతామని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సహోకార సంఘం సర్వసభ్యసమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వ సహోకారంతో బహుళార్ధక కేంద్ర సేవా కేంద్రాలుగా ఏరా ్పటుచేసి 25 రకాల సేవలను రైతులకు అందించే యోచనలో ఉన్నాయని ఆయన అన్నారు. రైతులకు కావల్సిన పెట్టుబడుల కోసం స్వల్పకాలిక, దీర్ఘకాలిక, వాటర్‌షెడ్,కర్షక మిత్ర రుణాలు సంఘం ద్వార అందిస్తున్నామని అదేవిధంగా పర్సన్ రుణాలు, చిరువ్యాపారులకు రుణాలు అందిస్తూ అందరికి అండగా ఉంటున్నామన్నారు. గతంలో ఎరువుల బస్తాల కోసం బారులు తీరేవారని నేడు ఆ పరిస్థితి లేదన్నారు. రైతులకు ఎప్పుడుకావల్సిన అపుడు ఎరువులు దొరుకుతున్నాయని అన్నారు. మంథనిసోసైటీ పరిధిలోని ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందని దీనికి ముఖ్యమంత్రి, వ్యవసాయ మంత్రి జడ్పీ చైర్మన్ పుట్ట మధు పూర్తిస్థాయిలో సహోకారం అందించారని ఆయన అన్నారు. రైతుల ముగింట కొనుగోలు జరిపి వారం రోజుల్లో వారిఖాతాలో డబ్బులు జమచేశామన్నారు. మంథని సహకార సంఘం ద్వార పెట్రోల్ బంక్, రా రైస్‌మిల్లు, వాటర్ ప్లాంటు, కామన్‌సర్వీస్ సెంటర్ ఏర్పాటుచేసి మర్ని సేవలను అందించనున్నామన్నారు. సంఘం ద్వార 826మంది మందికి రూ. 4కోట్ల 87లక్షల 74వేల 88కిగాను 517 మందికి రూ.2కోట్ల 76లక్షల, 16వేల 495 రైతుల ఖాతాల్లో రుణమాఫి డబ్బులు వచ్చాయన్నారు. సంఘాల అభివృద్ధి కోసం టెస్కాబ్ చేర్మన్ రవిందర్‌రావు రైతులకు విరివిగా రుణాలుమంజూరుచేస్తున్న కెడిసిసి బ్యాంకు జిల్లా సిఈవో సత్యనారాయణరావు, మంథని మేనేజర్ దుమ్మని లక్ష్మణ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. హరిత విప్లవ సాథథి ఎంఎస్ స్వామినాథన్ మృతి పట్ల సర్వసభ్యసమావేశం మౌనం పాటించి సంతాపం తెలిపింది. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో డైరక్టర్లు, మార్కెట్ కమిటీ డైరక్టర్లు గట్టయ్య గొబ్బూరి వంశీరాజ్, కెడిసిసి బ్యాంక్‌మేనేజర్ దుమ్మని లక్ష్మణ్, సిఈవో మామిడాల ఆశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిక



**పెగడపల్లి - ప్రభాతవార్త :** మండలంలోని దోమలకుంట గ్రామానికి చెందిన పలువురు యువకులు, వార్డు మెంబర్లు శుక్రవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. దోమలకుంట సర్పంచ్ బాలసాని నిహారిక శ్రీనివాస్ అధ్వర్యంలో కరీంనగర్ మంత్రి క్యాంపు కార్యాలయంలో యువకులను, వార్డు మెంబర్‌ను మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి ఈశ్వర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందని, పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలసాని శ్రీనివాస్ గౌడ్, వార్డు మెంబర్ బండారి సతీష్, యువకులు నాగుల కుమార్, పుప్పాల సురేష్, దేశెట్టి మల్లారెడ్డి, ఎల్లెంకి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# తైక్వాండో ఛాంపియన్ షిప్-2023 పోటీలు

**- అక్టోబర్ 1,2 తేదిలలో నిర్వహణ**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలో జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో తైక్వాండో ఛాంపియన్ షిప్-2023 పోటీలను అక్టోబర్ 1,2 తేదిలలో నిర్వహించనున్న కార్యక్రమమునకు సంబంధించి పోస్టర్,కరపత్రాలు,ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఛాంపియన్ షిప్ 2023 పోటీల నిర్వాహకులను ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ ఈ సందర్భంగా అభినందించారు.జిల్లా కేంద్రంలో జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో తైక్వాండో ఛాంపియన్ షిప్-2023 పోటీలను అక్టోబర్ 1,2 తేదిలలో నిర్వహిస్తున్నట్లు కార్యక్రమం నిర్వాహకులు,జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.సంతోష్ వివరించారు.ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా కేంద్రంలోని విరుపాక్షి గార్డెన్స్‌లో నిర్వహించనున్న జూనియర్,సబ్ జూనియర్ స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి సుమారు 600 మంది పైగా పాల్గొనమన్నారని తెలిపారు.37వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ స్థాయి క్యోరిగి విభాగంలో,11వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ స్థాయి పుమ్ సే విభాగంలోనూ,63వ రాష్ట్రస్థాయిలో నిర్వహించే క్యోరిగి పుమ్‌సే విభాగంలోనూ అంతర్ జిల్లా స్థాయి పోటీలు జరుగనున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌తోపాటు జగిత్యాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ చైర్మన్ మంచాల కృష్ణ,అధ్యక్షుడు కోల గంగారావు,ప్రధాన కార్యదర్శి జి.సంతోష్,ఉపాధ్యాక్షుడు డా.కోటగిరి భూమేష్,ఐఆర్‌సిఎస్ సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ కార్యకర్తలను మభ్యపెట్టి బిఆర్ఎస్‌లో చేర్చుకుంటున్నారు

**- బిజెపి రాష్ట కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి**



**మంథని రూరల్ - ప్రభాతవార్త:** బిజెపి పార్టీ నాయకులను కార ్యకర్తలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు మభ్యపెట్టి పార్టీలో చేర్చుకుంటున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ నుండి తిరిగి బిజెపిలోకి వచ్చిన ముత్యాలమ్మ వాడకు చెందిన దాసరి శ్రవణ్‌కు ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర ంలో అధికార బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయటమే కాకుండా నియోజకవర్గమును నాశనం చేశారన్నారు. బిజెపి కార్యకర్తలను మభ్యపెట్టి బిఆర్ఎస్ లో చేర్చుకుంటున్నారని బిఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మేపరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్‌రావు, జిల్లా అధికార ప్రతినిధి పోతరవేన క్రాంతికుమార్, పట్టణ అద్యక్షుడు బూడిద తిరుపతి, మండల అద్యక్షుడు వీరబోయిన రాజేందర్, రామగిరి ఇంఛార్జీ ఎడ్ల సదాశివ్, సీనియర్ నాయకులు కోరబోయిన మల్లికార్జున్ పటేల్ పాల్గొన్నారు.

# గుండె పోటు లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్రపంచ హృదయ దినోత్సవం సందర్బంగా సింగరేణి ఏరియా ఆసుపత్రి వైద్య ఆరోగ్య విభాగం వారు ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ ఆదేశాల మేరకు డిప్యూటీ సిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో గుండె పోటు లక్షణాలు, నివారణ చర్యల గురించి ఓసిపి 5 ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా గుండె పోటు లక్షణాలు, గుండె జబ్బులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఏరియా హెల్త్ ఆఫీస్ డాక్టర్ ఎన్.సుమన్ ఉద్యోగులకు వివరించారు. కార్యక్రమంలో గని మెనేజర్ అనిల్ గబాలే, సేఫ్టీ ఆఫీసర్ పి.శ్రీనివాస్, అన్ని కార్మిక సంఘాల నాయకులున్నారు.



# ఎంఐఎం గూండాల అలజడి ఉద్దేశపూర్వకమే

- దేశ వ్యతిరేక నినాదాలు చేస్తూ మత కలహాలు సృష్టించే కుట్ర చేశారు
- ఎంఐఎం గూండాలపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోండి
- పోలీస్ కమీషనర్‌కు బోయినిపల్లి ప్రవీణ్‌రావు ఆధ్వర్యంలో నేతల ఫిర్యాదు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ నివాసం, కార్యాలయంపై మజ్లిస్ గూండాలు ఉద్దేశపూర్వకంగా అలజడి సృష్టిస్తూ మత కలహాలు సృష్టించేందుకు కుట్ర పన్నారని పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు ఆరోపించారు. దేశ ద్రోహ నినాదాలు చేస్తూ అసభ్య పదజాలంతో దూషిస్తూ రెచ్చగొట్టేందుకు యత్నించారని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రవీణ్‌రావు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు శుక్రవారం నగర పోలీస్ కమీషనర్ సుబ్బారాయుడుకు ఫిర్యాదు చేశారు. చట్ట ప్రకారం ఎంఐఎం గూండాలపై వ్యవహరించి ఇలాంటి మళ్ళీ పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోండి అని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# గుండె ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

- డాక్టర్ బంగారి స్వామి



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** సంపూర్ణ ఆరోగ్యానికి, ప్రధాన అవయవైమన గుండె ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన అవగాహనను అందరూ కలిగి ఉండాలని రెనే హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బంగారి స్వామి అన్నారు. శుక్రవారం కరీంనగర్‌లోని గీత భవన్ చౌరస్తాలో రెనే హాస్పిటల్ కార్డియాలజీ డిపార్ట్మెంట్, నగర లయన్స్ క్లబ్స్, ఇండియన్ ఫిజీషియన్స్, అసోసియేషన్ కరీంనగర్ సంయుక్త నిర్వహనలో ప్రపంచ ఆరోగ్య దినం సందర్భంగా ఏర్పాటు చేసిన రెనే వాక్ ఏ థాన్‌ను నగర మేయర్ యాదగిరి సునీల్ రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు శారీరక వ్యాయామానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనంతరం రెనే హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ.. గుండెను సమర్ధవంతంగా వాడుకుంటూ, గుండె జబ్బుల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నేటి రోజుల్లో శారీరక, మానసిక ఆరోగ్యానికి ప్రతమ ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. వాకధాన్ ప్రారంభానికి ముందు హృదయ ఆకార బెలూన్లను ఆకాశానికి వదిలి హృదయ ఆరోగ్య పరిరక్షణ అవశ్యకతను తెలియజేశారు. అనంతరం ప్రారంభమైన వాకథాన్ మెడికెర్ ఆసుపత్రి, డాక్టర్ స్ట్రీట్, ఫారెస్ట్ ఆఫీస్ ప్రాంగణం, ఆర్అండ్‌బి కూడలి మీదుగా తెలంగాణ చౌక్ వరకు నిర్వమించారు. తెలంగాణ చౌక్ వద్ద ఆసుపత్రి సిబ్బంది ప్రదర్శించిన గుండె సంబంధ ఫ్లాష్ మాబ్ నృత్యం నిర్వహించి నగర పౌరులకు అవగాహన కలిపించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో రెనే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బంగారి రజనీ ప్రియదర్శిని, హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవింద్రచారి, డాక్టర్ దినకర్, డాక్టర్ రాజా విజయేందర్ రెడ్డి, డాక్టర్ రఫీ మొహమ్మద్, డాక్టర్ దీక్షిత్ బొజ్జ తదితరులు పాల్గొని వరల్డ్ హార్డ్ డే వాక్‌ధాన్‌ను విజయవంతం చేశారు.

# మిలాద ఉన్ నబీ వేడుకల్లో కొత్త జయపాల్ రెడ్డి



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు కరీంనగర్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముస్లింలు భారీ ర్యాలీ నిర్వహించారు. నగరంలోని కార్ఖానా గడ్డలోని బొంబాయి స్కూల్ నుండి ప్రారంభైన ఈ ర్యాలీ పాత బజార్‌లోని కరిముల్లాషా దర్గా వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో పాల్గొన్న ముస్లీంలకు, పాదచారులకు కాంగ్రెస్ నాయకులు కొత్త జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జ్యూస్, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బస్టాండ్ వద్ద ర్యాలీలో కొత్త జయపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ముస్లింలను అలయ్ బలయ్ చేస్తూ ఆత్మీయంగా పలకరించారు. అనంతరం పాత బజార్‌లోని కరిముల్లాసా దర్గా, జామ మసీద్‌లో కొత్త జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సవేరా ఆరిఫ్ టీం, నయీమ్, నదీమ్, అమ్జద్ లాల పర్యవేక్షణలో సుమారు 4 వేల మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు ముఫ్తి ఖాజా అలీముద్దీన్ సాయెబ్, మన్సూర్ తవాక్కలి కరీముల్లా షా దర్గాలో కొత్త జయపాల్ రెడ్డికి రాజకీయంగా విజయం సాధించాలని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం వారు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన కొత్త జయపాల్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. అనంతరం కొత్త జయపాలప్రెడ్డి ముస్లింలకు మిలాదన ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ర్యాలీలో గాయపడి సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతన్న ఫైజల్‌ను పరామర్శించారు.

## గ్రామీణ వ్యవసాయ కూలీలకు కూలీ బంద్ ఇవ్వాలి

- రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్

**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న గ్రామీణ వ్యవసాయ కూలీలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కూలీ బంద్ ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం బద్దం ఎల్లారెడ్డి భవన్లఓ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామీణ వ్యవసాయ కూలీలకు చేతి నిండ పని లేక కుటుంబ పోషణ భారమై ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్నారని, పాలకవర్గాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని, కూడు, గూడు, నీడ లేక దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నవంబర్ 2,3,4 తేదీల్లో భారతీయ కేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ మహాసభలు బీహార్ రాష్ట్రంలో పాట్నాలో జరుగుతున్నాయని, ఈ మహాసభల్లో దేశ వ్యాప్తంగా వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించి భవిష్యత్ వ్యవసాయ కార్మిక ఉద్యమాన్ని రూపకల్పన చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్, జిల్లా ఉపాధ్యక్షుడు అందే స్వామి, దరిపెల్లి అంకుస్, జిల్లా సహాయ కార్యదర్శి విలాసాగరం అంజయ్యు, ఎగుర్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## మేడికోవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 2కే వాక్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త** శుక్రవారం ఉదయం మేడికోవర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో వరల్డ్ హార్ట్ డే సందర్భంగా 2కే వాక్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డాక్టర్స్, కార్డియాలజీ డిపార్ట్మెంట్ డాక్టర్స్ మాట్లాడుతూ.. మనం అందరం మన గుండె పదిలంగా ఉంచుకోవాలని, నిద్రలేమి ఒత్తిడి, కాలుష్యంతో చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా హాజరైన నటుడు బిత్తిరి సత్తి మాట్లాడుతూ.. మన గుండె పదిలం చేస్కోవడం కోసం మనం మన మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవాలని అని అన్నారు. అనంతరం బిత్తిరి సత్తి ఎస్ఆర్ఆర్ కాలేజ్ గేట్ దగ్గర జెండా ఊపి 2కే వాక్నఉ ఆయన ప్రారంభించారు. బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు మేచినేని పవన్‌రావు, ఎస్ఆర్ఆర్ కాలేజ్ ప్రిన్సిపాల్ రామకృష్ణ, మేడికోవర్ హాస్పిటల్స్ డాక్టర్స్, మేచినేని పవన్‌రావు, ప్రోగ్రాం స్పాన్సర్ తోట కోటేశ్వర, వంగల పవన్, సుమారు 500 మంది ఈ 2కే వాక్‌లో పాల్గొన్నారు. ఈ వాక్‌లో పాల్గొన్న ప్రతి ఒక్క పార్టిసిపేట్‌కు హాస్పిటల్ నిర్వాహకులు టీ షర్ట్‌తో పాటు సర్టిఫికేట్ అందజేశారు.






## సంవత్సరంలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో కరీంనగర్ గ్రంధాలయాన్ని తీర్చిదిద్దినం

- జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా ఒక సంవత్సరంలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో కరీంనగర్ గ్రంధాలయాన్ని తీర్చిదిద్దినం అని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ అన్నారు. కరీంనగర్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ఈ సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌లకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రంధాలయ కార్యదర్శి అనిశెట్టి సరిత, సిబ్బంది కేక్ కట్ చేపించి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలు అందరితో ఈ సంవత్సరం చేసిన పనులపై, ఇక ముందు చేయాల్సిన పనులపై చర్చించి స్వీట్లు పంచి పెట్టారు. సంవత్సర అభివృద్ధిపై నివేదికను విడుదల చేశారు.

## కేజీబీవి, మోడల్ స్కూల్లో నాన్‌టీచింగ్ నాలుగు పోస్టులకు దరఖాస్తులు

- ఔట్ సోర్సింగ్ పద్ధతిలో మహిళా అభ్యర్థుల నియామకం
- విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్‌రెడ్డి



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయంలో, ముల్కనూర్ మోడల్ స్కూల్లో నాన్‌టీచింగ్ పోస్టులకు ఔట్ సోర్సింగ్ పద్దతిలో నియామకానికి గాను చిగురుమామిడి మండల నిరుద్యోగ మహిళా అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు త్రిసభ్య కమిటీ కన్వీనర్, మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. వీరు మాట్లాడుతూ కేజీబీవిలో నైట్ వాచ్‌వుమెన్ పోస్టు 01, విద్యార్హత పదవ తరగతి, 18 నుండి 45 సంవత్సరాల వయస్సు వరకు, నెలకు జీతం 9750, మోడల్ స్కూల్‌లో కేర్ టేకర్ పోస్టు 01, డిగ్రీతో బాటు బీఈడి లేదా డీఎడ్ విద్యార్హత కలిగి ఉండి, 25 నుంచి 40 సంవత్సరాల వయస్సు వరకు అర్హులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు అయిదు సంవత్సరాల మినహాయింపు ఉంటుందని, అనుభవంతో బాటు కంప్యూటర్ నాలెడ్జ్ తప్పనిసరి, నెలకు జీతం 12,500, నైట్ వాచ్‌వుమెన్ పోస్టు 01, విద్యార్హత 10వతరగతి, వయస్సు 18నుండి 45వరకు, నెలకు జీతం 8710, అసిస్టెంట్ కుక్ పోస్టు 01, విద్యార్హత 7వ తరగతి, వయస్సు 18నుండి 45 వరకు, నెలకు జీతం 6500 ఉంటుందని ఆసక్తి, అర్హత కలిగిన చిగురుమామిడి మండల మహిళా నిరుద్యోగ అభ్యర్థులు మాత్రమే తగిన అర్హత కలిగిన సర్టిఫికేట్లు జతపరిచి సెప్టెంబర్ 30వ తేదీ నుండి అక్టోబర్ 04వ తేదీ సాయంత్రం 4గంటల వరకు మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రం (ఎంఆర్‌సీ) కార్యాలయంలో సమర్పించాలని విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థి

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** ఈనెల 30 నుండి అక్టోబర్ 2 వరకు జగిత్యాలలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగనున్న సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 4వ తరగతి విద్యార్థి రాచకొండ హవీష్ రాఘవ్ ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రితేషన మెహతా తెలిపారు. రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన రాచకొండ హవీష్ రాఘవ్‌ను పాఠశాల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావును అభినందించారు. డైరెక్టర్లు ప్రసూన, అనూకర్‌రావు, రాకేష్, వియుఎం ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు రాము, రవీంద్ర పాత్రో, హరిప్రియ, సరిత, పిఈటీలు సుధాకర్, రాజు పాల్గొన్నారు.



# కుక్కలు బాబోయ్..... కుక్కలు

- కుక్కల సంచారంతో భయబ్రాంతులకు గురవుతున్న పట్టణ ప్రజలు
- జమ్మికుంట పట్టణ ప్రజలను వీధి కుక్కల బెడద నుండి కాపాడాలి

జమ్మికుంట, ప్రభాత వార్త:





కుక్కలు బాబోయ్ కుక్కలు అని జమ్మికుంట ప్రజలు బెంబేలు ఎత్తుతున్నారు. జమ్మికుంట పట్టణంలో వీధి కుక్కల సంచారం తీవ్రమైందని, వీధి కుక్కల బెడద నుండి జమ్మికుంట పట్టణ ప్రజలను కాపాడాలని పలువురు పట్టణ వాసులు సంబంధిత అధికారులను కోరారు. కుక్కల సంచారం ఎక్కువ అవడంతో పట్టణ వాసులు భయాందోళనకు గురవుతున్నారు. పట్టణంలో ఏ వీధిలో చూ సిన ఊర కుక్కలు దర్శ నమి సున్నాయి. కుక్కల దాడులు పలువురు గాయాల పాలు అవుతున్న వార్తలు ప్రతినిత్యం రాష్ట్రవ్యాప్తంగా వినిపిస్తున్నాయి. జమ్మికుంట పట్టణంలో సైతం గతంలో కుక్కలు చేసిన దాడిలో పలువురు పిల్లలు గాయపడిన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. ప్రస్తుతం కుక్కల బెడద తీవ్రంగా ఉందని పట్టణ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇటీవల శిశుమందిర్ సమీపంలో బాలిక కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడింది. ముఖ్యంగా ప్రతిరోజు వందలాది మంది మహిళలు, పిల్లలు, వాకర్లు, యువకులు సంచరిస్తున్న డిగ్రీ కళాశాల మైదానం చుట్టుపక్కల ఊర కుక్కల బెడద తీవ్రమైంది. పదుల సంఖ్యలో కుక్కలు గంపులు గుంపులుగా మైదానంలో తిరుగుతూ ప్రజలను భయ బ్రాంతులకు గురి చేస్తున్నాయి. చిన్న పిల్లలు, మహిళలు గ్రౌండ్ కు రావడానికి జంకుతున్నారు. ప్రమాదకర సంఘటనలు జరగకముందే కుక్కల బెడద నుండి రక్షించాలని మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి పట్టణంలో కుక్కలు లేకుండా చర్యలు చేపట్టాలని పలువురు పట్టణ ప్రజలు అధికారులను కోరుచున్నారు.

# గౌడ గర్జన సభను విజయవంతం చేయండి

-ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ సంఘాల జేపిసి కన్వీనర్ చిర్ర రాజు గౌడ్

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో గౌడ సంఘం అధ్యక్షులు దూలం రమేష్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా గౌడ సంఘాల జేపిసి కన్వీనర్ చిర్ర రాజు గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై గౌడ గర్జన సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం రాజుగౌడ్ మాట్లాడుతూ అక్టోబర్ 1వ తేదిన ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ గ్రౌండ్స్ లో జరిగే గౌడ గర్జన సభకు గౌడ కులస్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఈ సభలో ప్రభుత్వం ముందు గౌడ కులస్థులు డిమాండ్ లు గీతా కార్మికునికి లక్షలతో గౌడ బంధును ప్రకటించాలని, ప్రతి గీతా కార్మాకునికి సేఫ్టీ మొకు అందజేయాలని తెలిపారు. ప్రతి గీతా కార్మికునికి గీతా పారిశ్రామిక సొసైటి తరపున ప్రభుత్వం సభ్యత్వం కల్పించాలి, అదే విధంగా రాజకీయంలో గౌడ కులస్థులను సర్పంచ్, ఎంపిపి, జడ్పిటిసి స్థానాల వరకే పరిమితం చేయకుండా ప్రతి రాజకీయ పార్టీ కూడా ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి ఎమ్మెల్యే స్థానాన్ని కల్పించాలని డిమాండ్ లు చేస్తూ అక్టోబర్ 1న ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ హన్మకొండ యందు గౌడ గర్జన సభను నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాల గౌడ సంఘాల జేపిసి నాయకులు కంకటి సాగర్ గౌడ్, మార్క సునీల్, పెరుమాండ్ల అనిల్, గ్రామ గౌడ సంఘం మేడిపల్లి బిక్షపతి, గౌని మల్లేష్, దేశిని రమేష్, కంకటి రమేష్, పల్లెల రాజు, దూలం సాంబయ్య, గౌడ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికులకు హెల్త్ క్యాంప్...

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇల్లందకుంటలో స్వచ్ఛతహీ సేవా కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని 18 గ్రామాలలో పారిశుద్ధ కార్మికులకు హెల్త్ క్యాంప్‌ను మండల వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందకుంట గ్రామ సర్పంచ్ కంకణాల శ్రీలత సురేందర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ కోఆర్డినేటర్ కిషన్ స్వామి, ఎంపిడివో శంకర్, ఎంపివో వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ తులసీదాస్ మాట్లాడుతూ కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అహర్నిశలు కష్టపడి వైద్య సిబ్బంది, పారిశుద్ధ కార్మికులే సేవ చేసారని గుర్తు చేశారు. ముఖ్యంగా గ్రామాలలో కార్మికుల సేవలు వెల కట్టలేనివని అన్నారు. అనంతరం సీజనల్ వ్యాధులపై కార్మికులకు అవగాహన కల్పించారు. అలాగే 36 మంది కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేయబడునని, ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే ఇక్కడకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఏ.మోహన్‌రెడ్డి, సిహెచ్‌వో వి.శ్యామల, అనిత, ఏఎన్ఎంలు, ఆశాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రవి యాదవ్

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



అఖిల భారత యాదవ మహాసభ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇల్లందకుంట మండలంలోని లక్మాజిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు సింగిల్‌విండో డైరెక్టర్ నన్నెబోయిన రవి యాదవ్‌ని నియమిస్తూ జిల్లా అధ్యక్షులు నాగారపు సత్యానారాయణ యాదవ్‌కు నియామక పత్రాన్ని జారీ చేశారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ నా నియామకానికి కృషి చేసిన మంచాల పోశాలు యాదవ్, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, రాష్ట్ర నాయకులు భాషవేన మల్లేష్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చర్ల పద్మ, గీతాంజలి, హుజురాబాద్ నియోజకవర్గ అన్ని మండలాల అధ్యక్షులు గడ్డి రాములు యాదవ్, గిరవేన శ్రీనివాస్ యాదవ్, బద్దుల రాజ్‌కుమార్ యాదవ్, పాతరబోయిన రాజయ్య యాదవ్, మర్రి స్వామి యాదవ్, హుజురాబాద్ నియోజకవర్గం యాదవ కుల బాంధవులకు, అన్నా తమ్ముళ్లకు, అక్కా చెల్లెళ్లకు పేరు పేరు ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేస్తూ నాపై నమ్మకం ఉంచి నన్ను అఖిల భారత యాదవ మహాసభ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు అనునిత్యం యాదవ సంఘం అభివృద్ధికి కృషి చేస్తూ సమాజంలో అర్థ సంచార జాతులుగా సామాజిక వెనుకబాటు స్థానంలో ఉన్న నా యాదవ సమాజాన్ని జాగృతం చేస్తూ యాదవుల సంక్షేమానికి పాటు పడతానని అన్నారు.

# హుజూరాబాద్ వార్త



## రోడ్డెక్కి బిక్షాటన చేసిన అంగన్‌వాడీ సిబ్బంది

మల్యాల, ప్రభాత వార్త:



గత 19 రోజులుగా నిరవధిక సమ్మె చేపట్టిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు శుక్రవారం మల్యాల మండల కేంద్రంలో బిక్షాటన చేసి తమ నిరసన తెలిపారు. తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాల్సింది పోయి అంగన్‌వాడీ సెంటర్ల తాళాలను పగలగొట్టి తమను మానసిక వేదనకు గురి చేస్తున్నారని, ప్రభుత్వం తమ మొండి వైఖరిని వీడనాడి ఇప్పటికైనా తమ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ముందు ఆశ వర్కర్ల ధర్నా

మల్యాల, ప్రభాత వార్త:



తమ డిమాండ్లను నేరవేర్చాలని కోరుతూ మల్యాల మండలంలో నిరవధిక సమ్మెలో పాల్గొన్న ఆశ వర్కర్లు శుక్రవారం మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. న్యాయపరమైన తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు నినాదాలు చేశారు. సుమారు గంటసేపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన అనంతరం నిరవధిక సమ్మె శిబిరంలో పాల్గొన్నారు.

## కోరపల్లి ప్రభుత్వ పాఠశాలకు ఉదారత చాటుకున్న పిఎంకె ఫౌండేషన్..

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలోని హైస్కూల్ విద్యార్థులు గత కొంత కాలంగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న నీటి సమస్యకు స్పందించిన పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ గతంలో హైస్కూల్‌లో వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ గతంలో హైస్కూల్ లో బోరును వేయించడం జరిగింది. శుక్రవారం పిఎంకె ఫౌండేషన్ వారు రూ. 30వేల విలువ చేసే నూతన మోటార్ ను కొనుగోలు చేసి కోరపల్లి హైస్కూల్ కు అప్పగించగా హైస్కూల్ ప్రిన్సిపల్ సమ్మయ్య, పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు గండి రంజీత్ కుమార్ గౌడ్, గండి యాదగిరి గౌడ్, గిరవేన రాజయ్య, తాటిగంటి వీరస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భాజాపాకు సోమారపు రాజీనామా ?

**- స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు యత్నాలు**

**- మిత్రుల ఒత్తిడి వలనే పరిణామాలని దాట వేస్తున్న సత్యనారాయణ**

గోదావరిఖని, ప్రభాతవార్త.



భారతీయ జనతా పార్టీ పూర్వపు అధ్యక్షులు సీనియర్ రాజకీయ నాయకులు రామగుండం మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ భాజాపాకు రాజీనామా చేయడానికి సిద్ధమైనట్లు తెలుస్తుంది.. రామగుండం నియోజక వర్గం నుంచి 2009, 2014 రెండు పర్యాయాలు ఒకసారి స్వతంత్ర అభ్యర్థిగా, మరోసారి అప్పటి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గెలుపొందిన ఆయన కొన్ని రాజకీయ పరిణామాల వల్ల గత రెండు, మూడు సంవత్సరాల క్రితం ఆయన భారతీయ జనతా పార్టీలో చేరారు. ప్రస్తుతం ఆయన బిజెపి అభ్యర్థిగా రామగుండం ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి సన్నాహాలు చేస్తుండగా ఆయన సన్నిహిత వర్గాలు బిజెపి పార్టీ నుంచి చేయకూడదని సలహాలు, సూచనలు చేస్తున్న దరిమిలా తాను రాజీనామా చేయడానికి సూచన ప్రాయంగా అంగీకారం తెలిపినట్లు ఆయన తెలిపారు. అయితే ఆయన బిజెపి పార్టీ నాయకత్వం పెద్దగా తనను ఎవరూ కూడా ఇబ్బందులకు గురి చేయలేదని అన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తే గెలువు అవకాశాలుంటాయని పలువురు సూచిస్తున్నందు వల్ల తాను బిజెపి పార్టీకి రాజీనామా చేయాలని కార్యకర్తల అభిప్రాయాలను గౌరవిస్తున్నట్లు తెలిపారు. అలాగే తానే వేరే రాజకీయ పార్టీలకు పోతున్నట్లు వస్తున్న వాధనలు కొట్టి పారేశారు. అయితే సోమారపు సత్యనారాయణ ఇతర జాతీయ రాజకీయ పార్టీలకు పోవడానికి సన్నాహాలు చేస్తున్నట్లు వధంతులు వ్యాపించాయి.

## ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి

**- స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శంకర్**

చందుర్తి, ప్రభాతవార్త.

ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శంకర్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను చందుర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శంకర్ సందర్శించారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల ఉపస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రపంచ హృదయ దినోత్సవం (వరల్డ్ హార్ట్ డే) సందర్భంగా పుస్తక చిత్ర పటం సహాయంతో గుండె పని తీరు, ఆవశ్యకతను విద్యార్థులకు అవగాహన పరిచారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు నూతనంగా ప్రమోషన్‌పై వచ్చిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శంకర్‌ను శాలువాతో సన్మానించారు. పాఠశాల రికార్డులను, విద్యార్థుల తొలి మెట్టు సామర్థ్యాల రికార్డులను, ప్రతి తరగతిలోని విద్యార్థుల విషయ సామర్థ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శంకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయ పాలన పాటిస్తూ, క్రమశిక్షణతో పాఠశాలల విద్యార్థుల కనీస ప్రాథమిక సామర్థ్యాల అభివృద్ధికి కృషి చేయాలని, పాఠశాల విద్య పూర్తయ్యే సరికి విద్యార్థులందరూ ఆయా సబ్జెక్టులలో నిర్దేశించిన సామర్థ్యాలు, అభ్యసన ఫలితాలను సాధించేలాగా చూడాలని, అప్పుడే గుణాత్మక విద్యను సాధించినట్లుగా భావిస్తారని, పాఠశాల విద్యలో ప్రాథమిక విద్య పునాది వంటిదని, ప్రాథమిక స్థాయిలో సరైన మౌళిక భాషా, గణిత సామర్థ్యాల సాధన జరిగినప్పుడే విద్యార్థులు ఎలిమెంటరీ, ఉన్నత స్థాయిలోని సామర్థ్యాలను సాధించగలుగుతారని, విద్యా లక్ష్యాల సాధనకు మార్గం సుగమవుతుందని, తెలంగాణ రాష్ట్రంలో మౌళిక, బాషా గణితసామర్థ్యాల సాధన కోసం ప్రారంభించిన తొలి మెట్టు కార్యక్రమాన్ని



విజయవంతం చేయాలని, ప్రణాళికబద్ధమైన బోధనాభ్యసన ప్రక్రియ వల్లనే ఉత్తమ ఫలితాలను సాధించగలుగుతామని, ఉపాధ్యాయులు, విద్యార్థులకు ప్రణాళిక బద్ధమైన, సమర్ధవంతమైన బోధననందిస్తూ, నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు కడారి నరేష్, కటుకూరి ముఖేష్, ర్యాకం రవి, రొండి చంద్రకళ, మట్కం మమత, మాడపాటి స్వప్న ఉన్నారు.

## ఎమ్మెల్యేగా పోటీ చేస్తా.. మద్ధతు ఇవ్వండి

**- మాజీ జడ్పీ చైర్ పర్సన్ తులా ఉమా**

చందుర్తి, ప్రభాతవార్త.



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వేములవాడ అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని, మద్ధతు నివ్వాలని కరీంనగర్ మాజీ జడ్పీ చైర్ పర్సన్ తులా ఉమా అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని పెరుక సంఘం, ముదిరాజ్ సంఘం, మున్నూరు కాపు సంఘం కుల సంఘ సభ్యులను శుక్రవారం కలిశారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని, మద్ధతునివ్వాలని కుల సంఘ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య, నాయకులు హనుమయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు

కరీంనగర్ క్రైమ్ ప్రభాతవార్త:

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు తెలిపారు. నగరంలో 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉన్నదని, కావున సంబంధిత ఎసిపిల యొక్క ముందస్తూ అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని, ఎవరైనా ఈ అతిక్రమణకు పాల్పడినట్లయితే వారిపై విచారణ జరిపి చట్టరిత్యా తగు చర్యలు తీసుకుంటామని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరిని అయిన ఉపేక్షించబోమని ఆయన హెచ్చరించారు.

## ఉపా కేసులను ఎత్తివేయాలి

శంకరపట్నం, ప్రభాత వార్త:



పౌర, ప్రజాస్వామిక వాదులపై పెడుతున్న ఉపా కేసులను అన్నింటిని ఎత్తివేయాలని సామాజిక కార్యకర్త కొరిమి వెంకటస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేశవపట్నంలో విలేకరులతో మాట్లా డుతూ.... నిర్భంధ చట్టాలను వెంటనే ఎత్తివేయాలని ఆయన కోరారు. రాజకీయ పార్టీలు ఉపా చట్టాన్ని ఎత్తివేస్తామని మేనిఫెస్టోలో పెట్టాలని ఆయన కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం రద్దు చేసే వరకు ప్రజలు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగ పరిధీలో పనిచేసే వ్యక్తులను, రాజ్యాంగ సంస్థలను ఊపిరి పీల్చుకోకుండా చేయడానికి ఉపా చట్టాన్ని వాడుతున్నారని ఆరోపించారు. 150 మందికి పైగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఓటర్లకు ఈవీఎంలపై అవగాహన

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఓటు వేసే విధానంపై శుక్రవారం ఎలిగేడు మండలం లోని లోకపేట, ముప్పిరి తోట, ధూళికట్ట, లాలపల్లి, ఎలిగేడు, నారాయణపల్లి, సుల్తాన్‌పూర్, బురహాన్‌మియాపేట, నర్సాపూర్, రాములపల్లి రేకల్దేవ్‌పల్లి,శివపల్లి గ్రామాల్లో ఈవీఎం మొబైల్ వ్యాన్ ద్వారా ఓటు ఎలా వేయాలి అనే దానిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ప్రభావతి, ఐలయ్య యాదవ్,గొల్లె కావేరి భూమేష్, సింధుజ, కొండల్‌రెడ్డి, ఎల్లవ్వ, వెంకటేశ్వ రరావు,తంగెళ్ల స్వప్న,విజయేందర్‌రెడ్డి, సౌమ్య,శ్వేత,లత, ఇన్చార్జి రాకేష్,శైలజలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## కాంగ్రెస్ ముఖ్య నేతలతో ఐఎన్‌టియుసి డెలిగేషన్ సభ్యుల భేటీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఢిల్లీలో శుక్రవారం ఆల్ ఇండియా ఐఎన్‌టియుసి అధ్యక్షులు సంజీవ రెడ్డి తరుపున ఐఎన్‌టియుసి డెలిగేషన్ సభ్యులు పలువురు కాంగ్రెస్ ముఖ్య నేతలైన ఎఐసిసి జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్, ఎఐసిసి సెక్రటరీ థారిక్ అన్వర్‌లతో భేటీ అయ్యారు. తెలంగాణలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఐఎన్‌టియుసి కోటాలో రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ జనక్ ప్రసాద్‌కు ఇవ్వాలని ఐఎన్‌టియుసి డెలిగేషన్ సభ్యులు సంజీవ రెడ్డి తరుపున కోరారు. అంతేగాకుండా ఈ నెల 30న ఢిల్లీలో జరిగే ఐఎన్‌టియుసి సెంట్రల్ వర్కింగ్ కమిటీ సమావేశంలో తీర్మాణం చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖరన్, ఐఎన్‌టియుసి జాతీయ కార్యదర్శి జనక్ ప్రసాద్, ఐఎన్‌టియుసి జాతీ కార్యదర్శి ఆర్‌డి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్‌ను ఆశీర్వదించండి

**- యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త.



అక్టోబర్ 28న సింగరేణిలో జరిగే గుర్తింపు ఎన్నికల్లో బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్‌ను ఆశీర్వదించాలని యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య కార్మికులను కోరారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 11వ గని కార్మికులను శుక్రవారం ఆయన కలుసుకున్నారు. కార్మిక హక్కుల సాధన, సమస్యల పరిష్కారంలో బిఎంఎస్ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. 11వ వేజ్‌బోర్డు చారిత్రాత్మకమైన సంచలనమైన ఒప్పందంలో బిఎంఎస్ పెద్దన్న పాత్ర పోషించిందని అన్నారు. నిత్యం కార్మికుల వెన్నంటే ఉండే బిఎంఎస్‌ను సింగరేణిలో 7వ దఫాలో జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఆదరించి, ఆశీర్వదించి, గుర్తింపు సంఘంగా గెలిపించాలని కోరారు. నాయకులు వై.సారంగపాణి, మాదాసు రవీందర్, ఆకుల హరిణ్, సాయవేణి సతీష్, పోతరాజు భాస్కర్, దొంతుల కుమార్, బండారి శ్యాంసుందర్ తదితరులున్నారు.

## వార్డు సభ్యుని ప్రొటోకాల్‌పై వివాదం నిరసన

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో శుక్రవారం నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రారంభోత్సవంలో వార్డు సభ్యుని ప్రొటోకాల్ పై కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. ప్రొటోకాల్ పాటించకపోవడంపై అధికారులతో కాంగ్రెస్ నాయకులు వాగ్వివాదం జరుగుతుండడంతో పోలీసులు కలగజేసుకుని సాధుమనిపించారు. సర్పంచ్ భర్త స్వారీ చెప్పడంతో సమస్య సద్దుమరిగింది.

# జ్ఞాన సరస్వతి ఆలయంలో మేడిపల్లి సత్యం ప్రత్యేక పూజలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జ్ మేడిపల్లి సత్యం ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ మేరకు జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రతి పౌర్ణమి రోజున ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆయన అభిషేకంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్ స్వామి, శ్రీ బాష్యం నవీన్‌కుమార్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలను అందించారు. అనంతరం మేడిపల్లి సత్యం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులకు అన్నదానం వడ్డించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట: కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ జిల్లా అద్యక్షులు పురం రాజేశం, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, ఒకటవవార్డు కౌన్సిలర్ కొట్టె అశోక్, పార్టీ సీనియర్ నాయకులు కడారి శంకర్, మావురపు రాములు, మాజీ సర్పంచ్ గుంటి మల్లయ్య, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. చొప్పదండి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఐశ్వర్యలతో ఉండాలని జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జ్ఞాన సరస్వతి ఆలయంలో హనుమాన్ సాయి భక్త భజన మండలి సభ్యులు డోలక్ రాజు, చీకట్ల లచ్చయ్యలు పలు పాటలు పడి పలువుర్ని అలరించారు. జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

రామడుగు ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘ భవనంలో ఆర్.ఎం.పి. పి.ఎం.పి. వైద్యుల కార్యాలయంలో 9 లక్షలతో నిర్మాణం కానున్న మిగులు పనులకు శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ భూమి పూజ చేశారు. అనంతరం గోపాల్‌రావుపేట గ్రామంలో నేచర్ యూత్ క్లబ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేయనున్న జెండా గద్దెకు భూమి పూజ చేశారు. కరీంనగర్ హైద్రాబాద్ తరహాలో అతిపెద్ద జాతీయ జెండాను ఏర్పాటు చేయడం పట్ల యూత్ క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పంజాల ప్రమీల జగన్‌మోహన్ గౌడ్, ఎంపిపి కలిగేటి కవిత లక్ష్మణ్ మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి, మండల పరిషత్ ఉపాధ్యాక్షులు పురెళ్లగోపాల్ బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి మార్కొండ కిష్టారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు

# ఆరవ వార్డులో స్వచ్చత హి సేవ కార్యక్రమం

చొప్పదండి ప్రభాతవార్త:

పట్టణ పరిధిలోని స్వచ్చత హి సేవ కార్యక్రమంలో భాగంగా 6వ వార్డు పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వార్డు పరిధిలోని పొచమ్మ దేవాలయాన్ని దేవాలయ పరిధిలోని రోడ్లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక కౌన్సిలర్ జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ మున్సిపల్ శాఖమంత్రి కెటిఆర్ నేతృత్వంలో హరిత తెలంగాణతోపాటు స్వచ్చ తెలంగాణను తయారు చేసి రూపోందించడంలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలిచిందని అంతేకాకుండా గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా రాజ్యసభ సభ్యులు సంతోష్ రావు చెపట్టిన కార్యక్రమం అద్భుతమైన ఫలితాలను ఇస్తుందని ప్రతి గ్రామము, పట్టణము పచ్చదనంతో విరసిల్లుతుందని ఇది కేవలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ఘనతఅని అన్నారు. ఇంటి పరిసరాలతో పాటు రోడ్లపై చెత్త చెదారం వేయకూడదని అన్నారు. రాబోవు రోజులలో వార్డు పరిధిలో అత్యధిక నిధులతోప్రతి గల్లిని కూడా సిసి రోడ్లు, డ్రైనేజిటలతోఅభివృద్ధి పరుస్తామని అన్నారు. వారు పరిధిలో 40 సంవత్సరాల నుండి అభివృద్ధి అనేది లేక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నటువంటి వార్డును ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సహకారంతో అనేక సమస్యలు పూర్తి చేసి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని వారుతెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకువార్డు ప్రజల తరుఫున కృతజ్ఞతలుతెలిపారు. ఈ




కార్యక్రమంలో వార్డు స్పెషలాఫీసర్ ధరమ్ సింగ్, ఆర్ పి వడ్లూరి పద్మ, ఎక్స్ ఎంపిటిసి వడ్లూరి శోభన్‌బాబు, కోలపురి విజయ్‌కుమార్, వడ్లూరి శ్రీనివాస్, వడ్లూరి వెంకటస్వామి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వికలాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్ల పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:



మహిళలకు పిల్లలకు వికాలంగులు వయోవృద్దుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో వికాలాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్లను ఉచితంగా పంపిణి చేశారు. తెలంగాణ వికాలాంగుల కో ఆపరేటివ్ కార్పోరేషన్ ఆల్ ఇన్‌కో వారి సహాకారంతో 48 మంది దివ్యాంగులకు పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఈ ట్రై సైకిళ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్, జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, వైస్ చైర్మెన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి సాంబయ్య, సిడిపిఒ కస్తూరి, ఎంపిడిఒ స్వరూప, ఏసిడిపిఒ సౌందర్య, సూపర్‌వైజర్ రమాదేవి, పలు గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు లబ్దిదారులు పాల్గొన్నారు.

# మల్యాలలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంలో వ్యవసాయ, ఉద్యనవన శాఖల ఆధ్వర్యంలో రైతులకు ఉపయోగపడే విధంగా కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు శుక్రవారం అధికారులు స్థల పరిశీలన జరిపారు. ఈ మేరకు మల్యాల మేజర్ పంచాయతీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, తహశీల్దార్ మునీందర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి, సర్వేయర్ మధుకర్, పంచాయతీ ఈవో రవీందర్ తో పాటు సంబంధిత అధికారులతో కలిసి మార్కెట్ యార్డ్ సమీపంలో గల మల్లెగుట్ట ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలన జరిపారు. కృషి విజ్ఞాన కేంద్రం మంజూరు వలన ఈ ప్రాంత రైతులకు ఎంతగానో ఉపకరిస్తుందని భావిస్తున్నారు.

చొప్పదండి వార్త



# ప్రభుత్వ పాఠశాలకు ప్లేట్లు, గ్లాసులు వితరణ

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 100 మంది విద్యార్థులకు నగునూర్ గ్రామానికి చెందిన బండిపెల్లి ధర్మయ్య జ్ఞాపకార్థం తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బుర్ర పర్శరాం గౌడ్, బండిపెల్లి మల్లికార్జున్ గౌడ్‌లు ప్లేట్లను, గ్లాసులను వితరణగా అందజేశారు. ఈ మేరకు ప్రభుత్వం మద్యాహ్న బోజనం, అల్పాహారం రాగి జావా, అందించడంతో నిరుపేద విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు లేకపోవడంతో వారు స్పందించి వీటినిఅందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. రఘుకిషోర్, ఉపాధ్యాయులు పి. శ్రీదర్, జి. సరోజ, సిహెచ్ శ్రీనివాస్, సిఆర్‌పిలు సురేందర్, రమేష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుషేంద్రమణి, పుష్పలత, ఇందిరా, యశోద, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌డిఏ జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలో సైనిక్ స్కూల్ విద్యార్థి ప్రతిభ

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల విద్యార్థి 2023 ఎన్‌డిఏ జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలో పాల్గొని ఉత్తీర్ణత పొందినట్లు సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సి.హెచ్. లచ్చయ్య తెలిపారు. మండల పరిధిలోని కొలిమికుంట గ్రామానికి చెందిన మల్యాల ప్రణయ్ యూపిఎస్సి ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఎస్ఎస్‌బి ఇంటర్వ్యూకి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2018లో ఏర్పాటు చేసిన సైనిక్ పాఠశాలలో ఇప్పటివరకు 24 మంది విద్యార్థులు ఎన్‌డిఏలో అర్హత పొందినట్లు తెలిపారు. అందులో ఇద్దరు విద్యార్థులు పి. అశోక్‌సాయి, ఎ. ఉమాకాంత్‌లు ఎస్ఎస్‌బి ఇంటర్వ్యూలో ఉత్తమ ప్రతిభ కనబర్చి భారతదేశ వైమానిక దళానికి ఎంపికై కమీషన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రిన్సిపాల్ సిహెచ్ లచ్చయ్య, అద్యాపక బృందం, ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రత్యేకంగా అభినందించారు.

# ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్లను తనిఖీ చేసిన ఆర్‌డివో

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్లను హుజురాబాద్ ఆర్‌డివో రాజారెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్ నిర్వాహకులు స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డివో రాజారెడ్డి వెంట ఆర్ఐ తిరుపతి, శేఖర్, స్టాక్ పాయింట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో విజ్జన్న

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలో శుక్రవారం గడపగడపకు టిపిసిసి ఉపాధ్యక్షులు, పెద్దపల్లి మాజీ శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల అందిస్తామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ, 500 రూపాయలకే వంట గ్యాస్ అందజేస్తామని అన్నారు. ఓదెల గ్రామంలో నేను పాదయాత్ర చేస్తుంటే అనేక సమస్యలు ప్రజలు మాకు వివరించాలని స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి పెద్దపల్లి నియోజకవర్గానికి చేసింది ఏమి లేదని మండిపడ్డారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మీకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు రాకుండా ఉంటాయని కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలందరికి అండగా నిలిచి గొప్ప సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మూల ప్రేంసాగర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బోడకుంటి శంకర్, గోపతి సదానందం, రాజయ్య, తీర్థాల వీరన్న, బోయ సంతోష్, అప్పని కుమారస్వామి, ఎంపిటిసి రాగిరి రవీందర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్స్ ఆళ్ళ సుమన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గోలి లింగారెడ్డి, రెడ్డి రజనీకాంత్, రౌతు మనోజ్, కంకణాల భాస్కర్ రెడ్డి, క్యాతం వెంకన్న, గడిగొప్పుల సంతోష్, నరేష్, గొర్ల శ్రీనివాస్, రాచర్ల రాకేష్, మార్క సతీష్, పుప్పాల శంకర్, గోసిక రాజేశం, నిమ్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల మేలు కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం

**– 46 లాకర్లను ప్రారంభించిన ఫ్యాక్స్ చైర్మన్ తిరుపతి రెడ్డి**

వేములవాడ, ప్రభాతవార్త.

రైతుల మేలు కోసమే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మరో అడుగు ముందుకు వేసిందని ఫ్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఫ్యాక్స్ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన లాకర్లను, ఫ్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి, డైరెక్టర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు బాగు కోసం, ప్రాథమిక సహకార సంఘంలో లాకర్లను ఏర్పాటు చేశామని, రైతులు వీటిని వినియోగించుకోవాలని కోరారు. 46 లాకర్లను ఏర్పాటు చేశామని, రెంట్ పర్పస్‌లో రైతులకు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ లక్ష్మి కాంత రావు, తోట రాజు, జెసింత, వెంకటేశం, అమృత, మల్లేశం, సంజీవ రెడ్డి, లచ్చి రెడ్డి, సురేందర్ రెడ్డి, భూలవ్వ, రాజయ్య గౌడ్, తిరుపతి, కెడిసిసి బ్యాంక్ మెనేజర్ గుంటి సాయి



కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ అరుణ్ కుమార్, సొసైటీ సీఈవో మిట్ట లక్ష్మయ్య, సిబ్బంది శివ, శేఖర్, కోటేశ్వర్ తదితరులున్నారు.

# గృహలక్ష్మికి 1100 మంది లబ్ధిదారుల ఎంపిక

వేములవాడ, ప్రభాతవార్త.

గృహ లక్ష్మి పథకంలో 1100 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామని ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులతో ఎమ్మెల్యే డబుల్ బెడ్ రూం ఇండ్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో 55 కోట్లతో 1200 మందికి ఇండ్ల నిర్మాణం కోసం నాంది పలుకబోతున్నామని అన్నారు. నాలుగు రోజుల్లో ఇండ్ల నిర్మాణ పత్రాలను అందజేస్తామని తెలిపారు. వేములవాడ నియోజక వర్గంలో 170 కోట్లతో 4800 మంది లబ్ధిదారుల ఇండ్ల కేటాయింపులు త్వరలోనే పూర్తి



చేసి, లబ్ధిదారులకు అందజేస్తామని అన్నారు. పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్, మున్సిపల్ కమీషనర్ అన్వేష్ కుమార్, అన్ని మండలాల ఎంపిడిఓలు, తహాశీల్దార్‌లు, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, జడ్పి వైస్ చైర్మన్ హరి చరణ్ రావు, పార్టీ జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు తదితరులున్నారు.

# మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో మంత్రి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



మిలాద్ ఉన్ నబీ పురస్కరించుకొని శుక్రవారం కరీంనగర్ నిర్వహించారు. రాజీవ్ చౌక్‌లోని అస్లామ్ మసీద్ వద్ద రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వమతాలను పండుగులను సంతోషంగా జరుపుకోవాలని, తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలకు సమానంగా ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. సామరస్యంగా అన్ని మతాల పండుగలు నిర్వహించుకోవడం సంతోషమని, మత సామర్యాన్నికి ప్రతీకగా కరీంనగర్ నిలిచిందన్నారు. అనంతరం మంత్రి గంగుల కమలాకర్‌ను వారు శాలువాతో సత్కరించారు.

# నేడు పోతారంలో పౌర హక్కుల దినోత్సవం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంపోతారం గ్రామంలో నేడు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని ముత్తారం తహశీల్దార్ బి.రాజేశ్వరీ ఒక ప్రకటనలో తెలిపారు. అంటరాని తనం నిర్మూలన, ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలు, అధికారులు, దళిత సంఘాల నాయకులు పాల్గొనాలని కోరారు.

# దుబాయిలో గణేష్ నిమజ్జన వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.

ఉపాధి కొరకై దుబాయ్ వెళ్లిన చందుర్తి మండలానికి చెందిన వలస కార్మికులు గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకొని వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ భారత దేశ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శమని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయులు వినాయక నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవడం ఆనందకరమని అన్నారు. అందులో భాగంగానే తాము వినాయక చవితి పదవ వార్షికత్సోవ వేడుకలను నిర్వహించామని తెలిపారు. ఇందులో భాగంగా తొమ్మిది రోజులు వినాయకుడికి ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి, అనంతరం బుధవారం వినాయక నిమజ్జన కార్యక్రమాలు చేశామని అన్నారు. ఇందుకు సహకరించిన యూఎఈ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్త మల్లేశం, మార్త రమేష్, పులి గంగాధర్, మగ్రి శేఖర్, శ్రీధర్ల రవి, పోతరాజు శ్రీనివాస్, బండపల్లి వినోద్ పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## హిందూ ఐక్యతను జీర్ణించుకోలేకనే ఎంఐఎం దాడులు

**– కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంపై ఎంఐఎం దాడిని ఖండించిన బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ**

వేములవాడ, ప్రభాతవార్త.



హిందువుల ఐక్యతను జీర్ణించుకోలేకనే ఎంఐఎం దాడులు చేస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంపై ఎంఐఎం దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక నిమజ్జనం ఉత్సవాలు ఐక్యంగా సాగుతుంటే జీర్ణించుకోలేకనే దాడులు చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మద్ధతుతోనే ఎంఐఎం రెచ్చిపోతుందని చెప్పారు. ప్రశాంతంగా ఉన్న కరీంనగర్‌ను కల్లోలంగా తయారు చేసే కుట్ర జరుగుతుందని తెలిపారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే బిఆర్ఎస్, ఎంఐఎను ఉసిగొల్పుతోందని మండిపడ్డారు. శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బిఆర్ఎస్ చేసే కుట్రలకు బిజెపి భయపడదని, దాడులు చేస్తే ప్రతిదాడులు చేస్తామని హెచ్చరించారు. పార్లమెంట్ కార్యాలయంపై దాడులకు పాల్పడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## త్వరలో సింగిల్ విండో ఆధ్వర్యంలో భారీ గోదాం నిర్మాణం

**అర్ధవార్షిక సర్వసభ్య సమావేశంలో చైర్మన్ రమణారెడ్డి వెల్లడి**

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండల సింగిల్ విండో అర్ధవార్షిక సర్వసభ్య సమావేశం మండల కేంద్రంలో శుక్రవారం రోజున జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ ప్రాథమిక సహకార సభ్యత్వాల సంఖ్య పెంచాలని, ఇందుర్తిలో ఉన్న పెట్రో, డీజిల్ బంక్ వెంటనే తెరవాలని, యూరియా కొరత లేకుండా చూడాలని, ప్రతి గ్రామంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో యూరియా, క్రిమిసంహార మందులు రైతులకు అందే విధంగా చూడాలని, క్రాప్ లోన్ తీసుకున్న అర్హులైన రైతులందరికి రుణమాఫీ అయ్యేలా దృష్టి సారించాలని, నూతనంగా రుణం తీసుకునే లోన్ ప్రాసెస్ వేగవంతం చేయాలని కోరారు. చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చినప్పటి నుండి సంఘాన్ని లాభాల్లోకి తీసుకు వచ్చామని, ప్రతి సీజన్‌లో ధాన్య కొనుగోలు కేంద్రాల ద్వారా గణనీయ ధాన్య సేకరణ చేశామని, రైతులకు ఆర్ధిక భరోసా నింపటానికి మా సిబ్బంది నిరంతరం పనిచేస్తున్నారని, రైతుల సౌకర్యార్థం భారీ గోదాం నిర్మాణంనకై, స్థల సేకరణ తీర్మాణం కూడా చేశామని, త్వరలో నిర్మాణం కూడా చేపడతామని, పెట్రో పంపు కూడా తొందరలోనే ఓపెన్ చేయిస్తామని చైర్మన్ అన్నారు. ఇక రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో తిరిగి చెల్లించి సంఘ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైసస జిల్లా కమిటీ సభ్యులు సాంబారి కొమురయ్య, వైస్ చైర్మన్ కరివేద మహేందర్‌రెడ్డి, సంఘ డైరెక్టర్లు చాడ శ్రీధర్‌రెడ్డి, మాచమల్ల లక్ష్మి, ముద్రకోల రాజయ్య, అందె స్వామి, పోతరవేని శ్రీనివాస్, కూతురు రవిందర్‌రెడ్డి, తాళ్ళపెల్లి తిరుపతి, పేరాల లక్ష్మి, కేడీసీసీ బ్యాంకు మేనేజర్ గూడూరి అనిత, గాగిరెడ్డిపల్లి సర్పంచ్ సన్నీల్ల వెంకటేష్, సంఘ సీఈఓ కాటం నర్సయ్య, సిబ్బంది లింగయ్య, కుమార్, శ్రీనివాస్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం

### తూకంలో కోతలు విధిస్తున్నారని రైతుల ఆవేదన

### సర్వసభ్య సమావేశంలో వాడి వేడి చర్చ

సారంగాపూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రం ఆధ్వర్యంలో గోదాములో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా జెడ్పిటిసి మనోహర్‌రెడ్డి ,చైర్మన్ నర్సింహారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతుల సమస్యలన్నింటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రేచపల్లి సంఘం సంబంధించిన కొనుగోలు కేంద్రాలలో 2 కిలోల నుండి 4 కిలోల వరకు సంచికి కోతలు విధించడంతో తీవ్ర నష్టపోయామని అన్నారు. ఇలాంటి చర్యలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కొరత లేకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు లేవని



అన్నారు. ఎరువులు, విత్తనాలు తదితర పంపిణీల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ బాపిరాజు, వైస్ ఎంపిపి సొల్లు సురేంధర్, సర్పంచులు రాజేంధర్‌రెడ్డి, జయ ^లక్ష్మరెడ్డి, అరు ణ్, శ్రీలత, నాయకులు ఎండి ఇబ్రహీం, రామచంద్రారెడ్డి, ఆనంద్‌రెడ్డి, ప్రసాద్, బోదనపు మహేష్, సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దాసరి

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం దేశంలోనే తెలంగాణ రాష్ట్ర సంక్షేమంలో మొదటి స్థానంలో ఉందని ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఓదెల మండలంలోని నాంసానిపల్లి గ్రామంలో ఎమ్‌జిఎన్‌ఆర్‌ఈజీఎస్ 16, ఎస్‌డిఎఫ్ 4.5 లక్షల నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ నూతన భవానాన్ని ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... నియోజకవర్గంలో గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని బిఆర్‌ఎస్ పాలనలో జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరోసారి ప్రజల ఆశీర్వాదంతో మూడవసారి బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, మీ ఆశీర్వాదంతో పెద్దపల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డిని గ్రామపంచాయతీ పాలకవర్గం పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుక దేవి, మార్కెట్ వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపిడివో జి. సత్తయ్య, రైతు సమితి మండల కో ఆర్డినేటర్ కావేటి రాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, నాయకులు ఆకుల మహేందర్, సర్పంచ్ పోతుగంటి రమ రాజు, ఉప సర్పంచ్ వీరవేణి రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు, గ్రామ పాలకవర్గం సుమలత రాజయ్య, శివ ప్రసాద్, సౌజన్య శ్రీనివాస్, గంగిశెట్టి



ప్రభాకర్, లావణ్య కుమారస్వామి, సమ్మయ్య, సోన సతీష్, రాజ్ కుమార్, కందుల కొమురయ్య, నూనె పైడి శ్రీకాంత్, శ్రీలత, వివిధ గ్రామాల సర్పంచులు కర్క మల్లారెడ్డి, గుండేటి మధు యాదవ్, తిప్పారపు చిరంజీవి, గోవిందుల ఎల్లస్వామి, ఓదెలు, ఎంపిటిసిలు జీల తిరుపతి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణ రెడ్డి, నాయకులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, ఐరెడ్డి కిషన్ రెడ్డి, ఒజ్జా శ్రీనివాస్, గుగులోతు వస్త్రం నాయక్, డాక్టర్ సతీష్, చింతం మొగిళి, ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, పోతుగంటి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ తోనే సంక్షేమం పెద్దపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా ఎమ్మెల్యే దాసరి

### బిఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారిని పార్టీలోకి ఆహ్వానించిన దాసరి

ఓదెల, ప్రభాత వార్త:

బిఆర్‌ఎస్ తోనే తెలంగాణ సంక్షేమం ఏర్పడిందని, పెద్దపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా అని ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి పేర్కొన్నారు. ఓదెల మండలంలోని గుండ్లపల్లి, మడక గ్రామాలలో శుక్రవారం ఇంటింటా ప్రచారం చేసే కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డికి మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికి వారికి పూలమాల వేసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా గడప గడపకు ప్రచారాన్ని నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి వివరించి రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... భారతదేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలను సిఎం కేసీఆర్ రాష్ట్రంలో అమలు చేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. ఇతర రాష్ట్రాల సిఎంలు రాష్ట్రంలో పర్యటించి



ఇక్కడ పథకాలను గమనించి ఆయా రాష్ట్రాల్లో అమలు చేయడమే తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. గత పాలకుల హయంలో పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి నోచుకోలేదని గత తొమ్మిదెళ్ళలో అభివృద్ధి చేసి రాబోయే ఎన్నికల్లో మరోసారి ఓటు వేయాలని మాయమాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీని నమ్మితే మూడు గంటల కరెంటు మాత్రమే వస్తుందని, బిఆర్‌ఎస్ కు ఓటు వేస్తే మూడు పంటలు పండుతాయన్నారు. సిఎం కేసీఆర్ మున్సిపల్ శాఖ మంత్రి కేటిఆర్ నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు విడుదల చేశామని అన్నారు. గతంలో ఏ పాలకులు చేయలేని అభివృద్ధిని చేసి చూపామని అన్నారు. అధికారంలో ఉన్న నాడు ఏమి చేయలేని దద్దమ్మలు ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు అసత్యపు ప్రచారాలు చేస్తారన్నారు. పెద్దపల్లి ప్రజలు దొంగ మాటలు నమ్మే పరిస్థితి లేదని, మూడోసారిగా సిఎం కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యేగా మూడోసారి అవకాశం ఇవ్వాలని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. అధికారం కోసం కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ స్కీములను దొంగ ప్రచారం చేస్తుందని, అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో దమ్ముంటే రైతుబంధు, భీమా, దళిత బంధు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి పథకాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మడకలో పలువురు బిఆర్‌ఎస్ పార్టీలో చేరాగ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, రైతు సమితి మండల కో ఆర్డినేటర్ కావేటి రాజు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, జిల్లా డైరెక్టర్ కందుల సదాశివ్, యూత్ అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు, గుండేటి మధు, గట్టు మహేష్, సర్పంచ్ పులుగు తిరుపతి రెడ్డి, భాగ్య లక్ష్మి కొమురయ్య, ఎంపిటిసిలు ఆరెల్లి సరోజన మొండయ్య, నోముల పద్మావతి ఇంద్రా రెడ్డి, డాక్టర్ సతీష్, ఎంపిటిసి జీల తిరుపతి, గ్రామశాఖ అధ్యక్షులు కొట్టే మహేందర్, గొర్ల కుమార్, నాయకులు ఐరెడ్డి కిషన్ రెడ్డి, ఒజ్జ శ్రీనివాస్, పత్తి సమ్మిరెడ్డి, గుంటి శ్రీనివాస్, తిప్పారపు చిరంజీవి, గోవిందుల ఎల్లస్వామి, గుర్రం పద్మ వెంకట్ రెడ్డి, నారాయణ రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొట్టే దేవేందర్, ఆంజనేయులు, కృష్ణారెడ్డి, నంద క్రాంతి కుమార్, గోషిక లింగమూర్తి, రాజోజుల శివ, ఆసరి కుమార్, మ్యాకల శివ కుమార్, రేష్మా భేగం, సత్యనారాయణ రెడ్డి, రాజ కొమురయ్య, రమేష్, మల్లారెడ్డి, రవీందర్, ఉమా శంకర్, రాకేష్, తిరుపతి రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మపురి వార్త

# అంగన్‌వాడీల డిమాండ్లు పరిష్కరించాలి

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన అంగన్‌వాడీల సమ్మె 19 రోజు శుక్రవారం కొనసాగింది. అంగన్‌వాడీలు భిక్షాటన చేసి నిరసన తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కారించాలని, సమస్యలపై చర్చలు జరిపి తమకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జయపద్ర, రత్నమాల, శోభ, శైలజ, సత్తమ్మ, రమ, సుజాత, శ్రీదేవి, మణెమ్మ, భాగ్యమణి, వనజాత, మంగ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా పరిధిలోని అన్ని ప్రాంతాల్లో జరిగే గణపతి ఉత్సవాలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎస్పీ భాస్కర్ పేర్కొన్నారు. పోలీస్ వివిధ శాఖల అధికారులంతా సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. వినాయక నిమజ్జనంకోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది అని నిమజ్జన ప్రాంతాల్లో భారీ క్రేన్‌లను ఏర్పాట్లు చేశామన్నారు. వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా సాగేందుకు జిల్లా పరిధిలో 24న7 పని చేస్తూ భద్రత పరంగా పూర్తిస్థాయిలో ముందస్తు ప్రణాళిక ప్రకారం ఎక్కడ ఎలాంటి పొరపాట్లను తావులేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. విజిబుల్ పోలిసింగ్‌తో పాటు సిసిటివిలపై దృష్టి సారించామని, ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అధికారులంతా సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. ఎస్పీతో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్‌రావు, డిఎస్పీలు సురేష్, రవీంద్రకుమార్, ఎస్‌బి ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, పాటు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కెజిబివి టీచర్స్‌కు బెటి బచావో బేటి పడావో అవగాహన

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



కెజిబివి పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు జిల్లా మహిళా సాధికారత బృందం వారు, బేటి బచావో బేటి పడావో స్కీమ్‌లో భాగంగా కెజిబివి టీచర్స్ కు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారికి మహిళా సాధికారత గురించి, మహిళలు ఇంట్లో, సమాజంలో ఎదుర్కొంటున్న హింస గురించి, మహిళల యొక్క హక్కులు, అధికారాల గురించి వారికి వివరించడం జరిగింది. మహిళ శిశు సంక్షేమ శాఖ అందిస్తున్న సేవలు, వాటి సద్వినియోగం తెలపడం జరిగింది. వివిధ హెల్ప్ లైన్స్ నెంబర్స్ గురించి వివరించడం జరిగింది. బేటి బచావో బేటి పడావో పథకం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనుపమ కెజిబివి జెండర్ అండ్ ఈక్విటీ కో ఆర్డినేటర్, మధులత, స్పెషల్ ఆఫీసర్ జగిత్యాల, కెజిబివి ఉపాధ్యాయులు, జిల్లా మహిళా సాధికారత కేంద్రం డిస్టిక్ మిషన్ కో ఆర్డినేటర్ అశ్విని, గౌతమి, హేమశ్రీ పాల్గొన్నారు.

మంథని వార్త

# రైతుల సంక్షేమమే సహకార సంఘాల లక్ష్యం

## కొలనూర్ సింగిల్ విండో చైర్మన్ రామ్మోహన్‌రావు

కోనరావుపేట,ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే సహకార సంఘాల లక్ష్యమని కొలనూర్ సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ సర్వసభ్య సమావేశం చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రామ్మోహన్‌రావు మాట్లాడుతూ సహకార సంఘం నిరంతరం రైతుల సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు. రుణాలు, పంటల సాగు కోసం ఎరువులు అందుబాటు ఉంచి, రైతులు పండించిన వరి ధాన్యంను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులను వారి ఖాతాల్లో సకాలంలో జమా చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రైతులు తీసుకున్న రుణాలను సమయం ప్రకారం చెల్లించి, సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. సుద్దాలలో త్వరలోనే గోదాం నిర్మాణం పనులు చేపడతామన్నారు. రైతులకు మరింతా మెరుగైనా సేవలందించేందుకు ఎప్పటికప్పుడు తప్పులను సరి చేసుకోని



సేవలందిస్తామన్నారు. రైతులు అడిగిన సమస్యలను సమాధానం ఇవ్వడంతో పాటు వారి సూచనలు, సలహాల ప్రకారం మరింతా రైతులకు అందుబాటులో ఉంటూ, సేవలందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాశవేణి మహేష్‌యాదవ్, డైరెక్టర్‌లు చందూనాయక్,సాయికిరణ్, నాగిరెడ్డి, శ్రీనివాస్,సత్యనారాయణ,ఇప్ప రాములు, దేవ య య్య,రావ ఖలు,ఉత్తం అంజయ్య,సీఈవో రాజేశంతో పాటు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# బ్యాంక్ డిజిటల్ లావాదేవిలో పై అవగహన పొందాలి

కోనరావుపేట,ప్రభాతవార్త

బ్యాంక్ డిజిటల్ లావాదేవిల పై ఖాతాదారులు మరింతా అవగహా కలిగి ఉండాలని నిజామాబాద్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఉపేందర్ సూచించారు. శుక్రవారం కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో బ్యాంక్ ఆధ్వర్యంలో ఖాతాదారులకు సాంకేతిక,ఆర్థిక, అక్షరాస్యత పై అవగహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపేందర్ మాట్లాడుతూ రైతులు పొందిన పంట రుణాలను సకాలంలో చెల్లించి, బ్యాంక్ అందించే వడ్డీ రాయితీని పొందాలన్నారు. అర్హులైనా ప్రతి ఒక్కరూ ప్రభుత్వ బీమా పథకాలల్లో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం కళాజాత బృందం కళాకారుల బ్యాంక్ అందించే సేవలు, డిజిటల్ లావాదేవి లపై వివిధ రకాల రుణాలు, బీమా సౌకార్యల పై అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతిరెడ్డి



అరుణరెడ్డి, వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత, ఉపసర్పంచ్ మల్లేశం, రైతు సమన్వయ కోఆర్డినేటర్ రాజిరెడ్డి, అధికారులు వెంకటరమణ, పద్మయ్య, లింగన్న, రేణుక, జనార్ధన్, శోభారాణి, ఖాతాదారులు పాల్గొన్నారు.

# సకాలంలో రైతులకు రుణాలు అందిస్తాం

కోనరావుపేట,ప్రభాతవార్త

రుణమాఫీ పొందిన రైతులకు తిరిగి సకాలంలో రుణాల అందించేలా చర్యలు తీసుకున్నామని కోనరావుపేట సింగిల్ విండో చైర్మన్ బండ నర్స య్యయాదవ్ అన్నారు. శుక్రవారం కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం చైర్మన్ బండ నరస్స య్యయాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ బండ నర్స య్యయాదవ్ మాట్లాడుతూ రైతులకు సకాలంలో రుణాలు పొందడంతో పాటు తిరిగి రుణం సకాలంలో బ్యాంకు చెల్లించాలన్నారు. రైతులు ఇండస్ట్రీస్ పెట్టుకునేందుకు సైతం రుణాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సకాలంలో రైతులు రుణాలు చెల్లిస్తే, ప్రభుత్వం ఇచ్చే రాయితీ పైసలను రైతుల ఖాతాలో నేరుగా జమా చేయడం జరుగుతుందన్నారు. రైతులకు



సేవలందించేందుకు తమ సంఘం నిరంతరం పని చేస్తుందన్నారు. త్వరలోనే సహకార సంఘం ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ సేలందించేందుకు పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, సర్పంచ్ రేఖా, ఎంపీటీసీ చారీ, డైరెక్టర్‌లు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపులో లోపించిన పారదర్శకత

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపులో పారదర్శకత లోపించడాన్ని నిరసిస్తూ మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ హమిద్ శుక్రవారం తహసీల్దార్ లగిశెట్టి భూపతికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ అర్హులను కాకుండా అనర్హులను ఎంపిక చేశారని దీనిపై సమగ్ర విచారణ జరిపి అర్హులకు న్యాయం చేయాలని వినతిపత్రంలో డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగి తొమ్మిది ఏళ్ల అనంతరం ఆర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్‌లు అందని ద్రాక్షగా మిగిలాయని ఆవేదన వ్యక్తంచేశారు. లబ్ధిదారుల ఎంపిక జాబితా గ్రామసభ ద్వారా గుర్తించాల్సి ంది పోయి,బీఆర్ఎస్ నాయకుల పేర్లు ప్రకటించుకోవడం, ముందస్తు లబ్దిదారుల జాబితా ప్రకటించకపోవడం అధికారుల మొద్దు నిద్రకు నిదర్శనమని ఆరోపించారు. ఇప్పటికైన ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కెటిఆర్ తక్షణం స్పందించి అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్



చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్, ఎడబోయిన ప్రభాకర్, ఒరుగంటి నర్సి ంలు, పాపగారి రాజుగౌడ్, గంగి స్వామి, భాస్కర్, రాజుగౌడ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎఐఎఫ్‌బి మండల అధ్యక్షులుగా గోపగారి నియామకం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఆల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్ గంభీరావుపేట మండల శాఖ అధ్యక్షులుగా గోపగారి లక్ష్మినారాయణగౌడ్ శుక్రవారం నియమితులయ్యారు. ఫార్వర్డ్‌బ్లాక్ రాష్ట్ర ఎన్నికల ఇంచార్జీ కటకం మృత్యుంజయం, జిల్లా పార్టీ అధ్యక్షులు మేకల కమలాకర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని లక్ష్మినారాయణగౌడ్‌కు అందచేశారు. మండల శాఖ అధ్యక్షనిగా నియమించిన నా యకులకు ఈ సందర్భంగా కృతజ తలు తెలిపారు. మం డల ంలో పార్టీ ఎదుగుదలకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు



# కమాన్‌పూర్ కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షునిగా రవి నియామాకం

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



కమాన్‌పూర్ మండల కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ అద య్యక్షునిగా కుక్క రవిని నియమిస్తూ డివిజన్ ఎస్సీ సెల్ అద్యక్షుడు మంథని సత్యం శుక్రవారం నియామాక పత్రాన్ని అందించారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు రవిని నియమించటం జరిగిందని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమాన్‌పూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేవిధంగా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌అద్యక్షుడు వైనాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# పెరిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడ లక్ష్మణ్ సన్మానించిన పిఏసిఎస్

మంథని - ప్రభాతవార్త



పెరిక కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మంథనికి చెందిన దుమ్మని లక్ష్మణ్‌ను శుక్రవారం మంథని సింగిల్‌విండో సొసైటీలో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువకపి ్ప సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిక కుల అభివృద్ధికి దుమ్మని లక్ష్మణ్ కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, డైరక్టర్లు రాజుగౌడ్, ఆకుల రాజబాబు, పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్, ఒడెలు, గడ్డం పోచం, లెక్కల కిషన్‌రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి, ఉడుత మాధవి, దేవళ్ల విజయ్‌కుమార్, మార్కెట్ కమిటి డైరక్టర్లు గొబ్బూరి వంశీరాజ్, వేలు ్ల గట్టయ్య, సిఈవో మామిడాల ఆశోక్‌కుమార్ ,, సిబ్బంది బెజ్జంగి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణపతి నిమజ్జన శోభయాత్ర

గంభీరావుపేట, ప్రభాతవార్త:

విఘ్నాలు తొలగించే వినాయక గణపతి నిమజ్జన శోభయాత్ర శుక్రవారం రాత్రి గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. దారిపోడువున భక్తిశ్రద్ధలు, బ్యాండ్‌మేళాలతో వినాయకుల శోభయాత్ర వైభవంగా కొనసాగింది. వినాయక నవరాత్రోత్స వాలలో తొమ్మిది రోజుల పూజలు అందకున్న అనంతరం మండల కేంద్రంలో వివిధ మండపాలలో నెలకొల్పిన వినాయకులను శోభయాత్ర ద్వారా వినాయకులను స్ధానిక చెరువులో నిమజ్జనం చేశారు. పెద్ద ఎత్తున ప్రజలు నిమజ్జన శోభయాత్రలో పాల్గొన్నారు. నిమజ్జన ఉత్స వాలలో ఏలాంటి సంఘటనలు జరుగకుండా పెద్ద ఎత్తున పోలీసులను మొహరించి ఎల్లారెడ్డిపేట సీఐ శశిధర్‌రెడి, స్ధానిక ఎస్సై మహేష్ దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు.



# సింగరేణి బీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**- సింగరేణి బీసీ లైజన్ అధికారి ఏర్పాటుకై**
**బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల హామీ**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆర్జీ 1 అధ్యక్షుఉ డాక్టర్ మధుకుమార్, ఆర్జీ 2 అధ్యక్షులు చంద్రమౌళి, ఆర్జీ 3 అధ్యక్షులు ఐలయ్య, ఉపాధ్యక్షులు వసంత్ కుమార్, గౌరవ ముఖ్య సలహాదారు చిలక శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ సారంగపాణి అసోసియేషన్ కార్యవర్గం ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రిగంగుల కమలాకర్‌ను కలిశారు. సింగరేణిలో బిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారం, బిసి ఉద్యోగుల సంఘం ఆఫీస్ ఏర్పాటు, బిసి లైజన్ అధికారి ఆవశ్యకతను వివరిస్తూ వినతి అందజేశారు. వారు సానుకూలంగా స్పందిస్తూ సింగరేణి సిఅండ్ఎండి శ్రీధర్‌తో మాట్లాడి సింగరేణి బిసిల ఆకాంక్షల పరిష్కారానికై త్వరలో కృషి చేస్తామని ఖచ్చితమైన హామీ ఇచ్చారు.



# అంగన్‌వాడీల సమస్యలపై వినోద్ కుమార్‌తో చర్చలు

**- రెండు రోజుల్లో సిఎంతో మాట్లాడుతానని హామీ**

**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** గత కొన్ని రోజులుగా విధులు బహిష్కరించి నిరవధిక ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి, అంగన్‌వాడీ నాయకురాళ్లు చర్చలు జరిపారు. శుక్రవారం హైదరబాద్‌లోని వినోద్ కుమార్‌ను కలిసి అంగన్‌వాడీల సమస్యలపై చర్చించారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 28 డిమాండ్లతో గత నెల 28న ప్రభుత్వానికి సమ్మె నోటీస్ ఇచ్చి ఈ నెల 11 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నారు. గత 19 రోజులుగా అంగన్‌వాడీలు ఆందోళన చేస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి ఆద్వర్యంలో జెఎసి రాష్ట్ర అంగన్‌వాడీ నాయకత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్‌ను హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం అంగన్‌వాడీల సమస్యలపై చర్చలు జరిపినట్లు ప్రతినిధులు తెలిపారు. అంగన్‌వాడీల జీతాల పెంపు, గ్యాట్యూవిటీ, పెన్షన్, రిటర్మెంట్ బెనిఫిట్, ప్రమాద భీమా సౌకర్యం, హెల్త్ కార్డులు తదితర డిమాండ్లపై చాడ వెంకటరరెడ్డితో మాట్లాడి సిఎంతో చర్చించి రెండు రోజుల్లో సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. అంగన్‌వాడీల సమస్యలపై వినోద్ కుమార్‌ను



కల్పించి రాష్ట్రంలో 70 వేల అంగన్‌వాడీల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించేలా తోడ్పాటును అందించిన వెంకటరెడ్డికి జెఎసి తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి రాష్ట్ర అద్యక్షుడు ఎండి యూనస్, కార్యదర్శి టెకుమల్ల సమ్మయ్య, సిపిఐ కార్యవర్గ సభ్యులు ఇటి నరసింహ, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ అద్యక్షురాలు ఎం సాయి ఈశ్వరి, ప్రధాన కార్యదర్శి నండూరి కర్ణకుమారి, ఉపాద్యక్షురాలు కల్లూరి చందన, కార్యదర్శి డి రజిత, రాష్ట్ర కోశాదికారి పారిజాన్, రజిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజారాంపల్లిలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రెస్‌మీట్



**ఎండపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారంపెల్లి గ్రామంలో శుక్రవారం రోజున మాజీ మంత్రి,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ముఖ్యమంత్రి కెసిఆర్ తన స్వార్ధపూరిత రాజకీయాల కోసం కమీషన్లకు కక్కుర్తిపడి కేంద్రంలో బిజెపి ప్రభుత్వంతో 2019-20 వరకు మిత్రపక్షంగా ఉంటూ కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించే అవకాశం ఉన్నప్పటికీ దాన్ని చెయ్యలేదని, తెలంగాణ రైతాంగానికి సాగునీటి కోసం 4 వేల మెగావాట్ల విద్యుత్‌ని రాష్ట్ర ప్రభుత్వం పైన ఎటువంటి ఆర్థికభారం పడకుండా రాష్ట్రానికి లభించే విధంగా విభజన చట్టంలో చెప్పడం జరిగింది. రాష్ట్రప్రభుత్వంపైన ఎటువంటి ఆర్థికభారం పడకుండా వచ్చేవిద్యుత్ విషయంలో ఎన్‌టిపిసిపై ఎటువంటి ఒత్తిడి చేయకపోగా యాదాద్రి దగ్గర 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రైతాంగం వ్యవసాయంపై ఆధారపడి ముందుకు వెళ్తుండడంతో 2004లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే 9 గంటల ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగింది.కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించే ప్రాజెక్టు పర్యవేక్షణ మొత్తం కేంద్రం పరిధిలోకి వెళ్తుంది కాబట్టి కేవలం కమిషన్ల కక్కుర్తి కొరకే కాళేశ్వరం ప్రాజెక్టును 1,20,000 వేల కోట్లతో నిర్మాణం చేసి,రాష్ట్రాన్ని అప్పులోకి తీసేయడం జరిగిందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు,యాదాద్రి పవర్ ప్రాజెక్టు రెండింటి నిర్మాణం చేసి ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష 70 వేల కోట్ల రూపాయల అప్పు భారాన్ని తెలంగాణ ప్రజానీకంపై మోపడం జరిగిందన్నారు.ఈ విషయంలో ప్రజలకు కెసిఆర్ జవాబుదారి అని అన్నారు.రైతులకు వెన్నుదన్నుగా నిలిచింది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే,సాగునీరు విషయంలో,విద్యుత్ విషయంలో గిట్టుబాటు విషయంలో ఈ విధంగా ఎన్నో కార్యక్రమాలు రైతాంగం కోసం కాంగ్రెస్‌పార్టీ చేయడం జరిగింది.రైతుబంధు ఇస్తున్నాం అనే నెపంతో మిల్లర్ల చేతిలో రైతులను దోపిడికి గురి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యాక్షులు గుండేటి జితేంధర్‌రెడ్డి,వెల్గటూర్ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేంధర్‌రెడ్డి,గొల్లపల్లి మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్‌రెడ్డి,ధర్మారం మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, ఎంపిటిసి మంజుల,ఎండపల్లి బిసి సెల్ అధ్యక్షులు మల్లేశం, రాజిరెడ్డి, అధికార ప్రతినిధి గాజుల వినయ్, సోమిశెట్టి రమేష్, చంద్రమౌళి, శ్రవణ్‌రెడ్డి, గెల్లు శ్రీనివాస్, మాచెర్ల సంజీవ్, మహేష్, అశోక్, సుశీల్, పోలోజు శ్రీనివాస్, కుమార్‌స్వామి, వెంకటస్వామి, జితేంధర్, బుచ్చయ్య, గంగయ్య, రవి, లక్ష్మణ్, శ్రీధర్, భైరం రెడ్డి, రాజయ్య, సాయి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్ పర్యటన కోసం ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి కొప్పుల ఈశ్వర్

**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి నియోజకవర్గ కేంద్రాన్ని మంత్రి కెటిఆర్ అక్టోబర్ 3న పర్యటించనుండగా,అందుకోసం ధర్మపురిలో నిర్వహించిన ఏర్పాట్లను మంత్రి శుక్రవారం జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష,జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్‌తో కలిసి పరిశీలించారు.ధర్మపురిలో నిర్మించిన మాత శిశు సంరక్షణ కేంద్రాన్ని మంత్రి కేటిఆర్ ప్రారంభించనుండగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాత శిశు సంరక్షణ కేంద్రంతో పాటు పైలాన్,హెలిప్యాడ్ కోసం ఏర్పాటు చేసిన స్థలాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని పరిశీలించారు.కేటిఆర్ పర్యటన ప్రారంభం నుండి పూర్తయ్యే వరకు అవసరమయ్యే ఏర్పాట్ల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి వెంట డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,జెడ్పిటిసి సభ్యురాలు బత్తిని అరుణ,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న,ఎఎంసి చైర్మన్ అయ్యోరి రాజేష్,వైస్ చైర్మన్ అక్కనపెల్లి సునీల్,తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర పరిశ్రమలు, ఐటి పురపాలక శాఖ మంత్రి పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**- మంత్రి కెటిఆర్ పర్యటన ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో అక్టోబర్ 1న రాష్ట్ర పరిశ్రమలు, ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ పర్యటన పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రాష్ట్ర మంత్రి కెటిఆర్ పర్యటన సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్‌లు జె.అరుణశ్రీ, శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి జిల్లా అధికారులతో పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు. అక్టోబర్ 1న పెద్దపల్లి, రామగుండం నియోజక వర్గాల పరిధిలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ పర్యటించనున్నారని, మంత్రి పర్యటన నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి మధుమోహన్, పెద్దపల్లి ఎసిపి ఎడ్ల మహేష్, కలెక్టరేట్ ఎఓ శ్రీనివాస్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## ప్రతి పాఠశాలకు నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేయాలి


**- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రతి పాఠశాలకు నాణ్యమైన సన్న బియ్యం మధ్యాహ్న భోజన పథకం కింద సరఫరా చేయాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్న భోజన పథకం అమలుపై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సమీక్షించారు. అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ ప్రతీ పాఠశాలకు నాణ్యతతో కూడిన సన్న బియ్యం సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంఓల జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మెనేజర్, జిల్లా పౌరసరఫరాల అధికారి తోట వెంకటేష్, మండల విద్యాధికారులు, మండల స్థాయి గోదాముల అధికారులు తదితరులున్నారు.

## ప్రణాళిక బద్ధంగా ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకోవాలి

**- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ధాన్యం మద్ధతు ధరపై కొనుగోలుకై అధికారులు సన్నద్ధం కావాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వానాకాలం సీజన్‌లో ధాన్యం పంట కొనుగోలుపై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లోసమీక్షించారు. అదనపు కలెక్టర్ వ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణకు కావాల్సిన మౌళిక సదుపాయాలు, టార్పాలిన్ కవర్లు, తేమ మీటర్లు, ప్యాడీ క్లీనర్లు, ఎలక్ట్రికల్ కాంటాలు ఏర్పాటు చేయాలని, హామీలను ముందస్తుగా సమకూర్చుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మెనేజర్, జిల్లా పౌరసరఫరాల అధికారి తోట వెంకటేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, జిల్లా వ్యవసాయాధికారి ఆది రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా సహకార అధికారి మైకేల్ బోస్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్లో కలిసిన తెలంగాణ ఈ పంచాయతీ టెక్నికల్ వింగ్ జగిత్యాల కార్యవర్గ సభ్యులు.పంచాయతీరాజ్ శాఖలో టెక్నికల్ విభాగంలో గత 13 సంవత్సరాలుగా పనిచేస్తున్న జిల్లా ప్రాజెక్టు మేనేజర్లకు,గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు పేస్కేల్,ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందజేశారు. సాను కూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు.

